అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల
వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 286 | 28-11-2025 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## రాజకీయాల్లో గెలుపోటములు సహజం

- మళ్లీ గెలుస్తాం... కెసిఆర్‌ను సిఎంను చేస్తాం
- అసలు యుద్ధం 2028లో ఉంటుంది
- తెలంగాణ భవన్‌లో వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ గెలుస్తాం..అధికారంలోకి వస్తామని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు.

వార్త 2లో

## ప్రపంచానికే ఆదర్శం మన యువత..



- వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది: ప్రధాని మోదీ
- భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని
- అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- యాప్‌ల నుంచి డీప్-టెక్ వైపు యువత అడుగులు

భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మవి శ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సాను కూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశిం చగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్- 'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు.

2 లో..





## శ్రీలంక తీరంలో కేంద్రీకృతమైన తుపాన్

2

- తుఫాన్‌కు దిత్వాహ్‌గా నామకరణం
- మత్స్యకారులను అప్రమత్తం చేసిన అధికారులు
- ఏపిలో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక

## బతుకమ్మకుంట వ్యవహారం

### హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం
### డిసెంబర్ 5లోపు కోర్టు ఎదుట హాజరుకు ఆదేశం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంట వివాదంలో డిసెంబర్ 5వ తేదీ లోపు కోర్టు ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావాలని ఏవీ రంగనాథ్‌ను ఆదేశించింది. లేకుంటే నాన్ బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేస్తామని హైకోర్టు హెచ్చరించింది. బతుకమ్మకుంట వ్యవహారంలో హైకోర్టుకు ఏవీ రంగనాథ్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆయనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంటలోని ప్రైవేట్ స్థలంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయవద్దంటూ ఈ ఏడాది జూన్12వ తేదీన కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉల్లంఘిం చారంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి చర్యలు తీసుకో వద్దంటూ ఆయన సూచించింది. అంతేకా కుండా వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలంటూ రంగనాథ్‌ను ఆదేశించింది. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. కానీ కోర్టుకు హైడ్రా కమిషనర్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే ఇప్పటికే ఇక్కడ సుందరీకరణ పనులు సాగాయి. పూర్వవైభవం తీసుకుని వచ్చారు. ఇటీవల సిఎం రేవంత్ తదిత రులు కలిసి ప్రారంభించారు.

## అబద్ధాలకు అంబాసిడర్ కెటిఆర్



- అబద్ధపు ప్రచారాలతో ప్రజలు ఏమార్చే రకం
- బిసి రిజర్వేషన్లపై చేస్తున్న వ్యాఖ్యలు సత్యదూరం
- కెటిఆర్ వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టిన మంత్రి సీతక్క

2 లో..

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 17 శాతానికి తగ్గించిందన్న బిఆర్ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యలను మంత్రి సీతక్క తిప్పికొట్టారు. అబద్ధపు ప్రచారాలతో ప్రజలను ఏమార్చలేరని గట్టిగా జవాబు ఇచ్చారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. అబద్ధాలకు అంబాసిడర్‌గా మారి కేటీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని బీసీలు విశ్వసించరని తెలిపారు. కేటీఆర్ ప్రచారం చేస్తున్నట్లుగా బీసీల రిజర్వేషన్‌లు ఎక్కడా తగ్గలేదని స్పష్టం చేశారు.

## ఢిల్లీలో ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్

### డ్రగ్ కార్టెల్‌లో ఉన్న 50మంది నైజీరియన్ల అరెస్ట్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

: దేశరాజధాని ఢిల్లీ తెలంగాణ ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టి డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్న 50 నైజీరియన్లను పట్టుకుంది. వీరంతా వీసా గడువు ముగిసినా మనదేశంలో తిష్టవేసి కూర్చుకు న్నారు. మాదకద్రవ్యాలను అరికట్టేందుకు కృషిచేస్తున్న ఈగల్ పోలీసులు ఈ భారీ ఆ పరేషన్లు పూర్తి చేశారు. దిల్లీ, గ్రేటర్ నొ యిడా, గ్వాలియర్, విశాఖపట్నం కేంద్రం గా పనిచేస్తున్న డ్రగ్స్ నెట్‌వర్క్‌లపై ఏకకాల ంలో దాడులు నిర్వహించారు. దిల్లీలో అ క్కడి క్రైమ్ బ్రాంచ్ సమన్వయంతో ఈగల్ ఫోర్స్ మెగా ఆపరేషన్‌ను చేపట్టింది. ఈ సంయుక్త బృందంలో దిల్లీ క్రైమ్ బ్రాంచ్ నుంచి వందమంది అధికారులు, ఈగల్ ఫోర్స్ నుంచి 124 మంది అధికారులు పా ల్గొన్నారు. మెహ్రౌలి, సంత్ నగర్, ప్రతాప్ ఎన్‌క్లేవ్, పృథ్వీ పార్క్, చంద్ర నగర్ తదితర 20కి పైగా ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. గడువు ముగిసిన వీసాలతో నివసిస్తున్న 50 మందికి పైగా నైజీరి యన్లను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట యిన వారంతా ఒక పెద్ద నైజీరియన్ డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్నట్లు గుర్తిం చారు. పలు ప్రాంతాల్లో భారీగా మాదకద్ర వ్యాలు కూడా స్వాధీనం చేసుకున్నారు.

## హాంకాంగ్ అగ్ని ప్రమాద ఘటన..

### 55కి చేరిన మృతుల సంఖ్య..
### 279 మంది మిస్సింగ్

హాంకాంగ్: అక్షరకలం ప్రతినిధి

హాంకాంగ్‌లోని తాయ్ పో జిల్లాలోని ఎత్తైన అపార్ట్‌మెంట్ భవనాల్లో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య 55కి పెరిగిందని అధికారులు తెలిపారు. దీనిని, హాంకాంగ్ చరిత్రలోనే అత్యంత దారుణమైన అగ్నిప్రమాదంగా పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం వాంగ్ ఫక్ కోర్టు కాంప్లెక్స్‌లోని 32 అంతస్తుల భవనాల్లో అగ్ని ప్రమాదం సంభవించింది. మంటల్లో ఐదు భారీ టవర్స్ పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదంలో దాదాపు 279 మంది గల్లంతైనట్లు తెలు స్తోంది. ప్రస్తుతం ఘటనాస్థలంలో అగ్ని మాపక సిబ్బంది, అత్యవసర బృందాలు సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు. ఇప్ప టికే చాలా మందిని రక్షించిన సహాయక బృందాలు.. భవనాల్లో చిక్కుకున్న మిగతా వారిని కూడా బయటకు తీసుకొచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గురువారం ఉద యం నాటికి నాలుగు భవనాల్లో మంటలు నియంత్రణలోకి వచ్చినట్లు అగ్నిమాపక సేవల విభాగం తెలిపింది. కాగా, ఈ అగ్నిప్రమాదానికి సంబంధించి నరహత్య అనుమానంతో ముగ్గురు వ్యక్తులను హాంకాంగ్ పోలీసులు అరెస్టు చేశారు.



## బీసీ రిజర్వేషన్లు ఒక పొలిటికల్ డ్రామా..

### బీసీ రిజర్వేషన్లు ఒక పొలిటికల్ డ్రామా..
### ఎంపీ అరవింద్ షాకింగ్ కామెంట్స్

నిజామాబాద్,



బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నిజా మాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజ ర్వేషన్లు ఒక పొలిటికల్ డ్రామా అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇవా ళ(గురువారం) నిజామాబాద్‌లో ఎం పీ అరవింద్ పర్య టించారు. ఈ సం దర్భంగా పలు కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. అనంతరం మీడియా తో ఎంపీ అరవింద్ మాట్లాడారు. తె లంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారం టీ లని పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్ర భుత్వం విఫలమైందని విమర్శించా రు. సీఎం రేవంత్‌రెడ్డి హామీలు అమ లు చేయలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.

## వచ్చే ఆదాయాన్ని సంక్షేమ, అభివృద్ధి పనులకు ఉపయోగిస్తాం



హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

నగరంలో పరిశ్రమలు ఒఆర్ఆర్ వెలుపలకు తరలించాలనేది తమ ప్రణాళిక అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హిల్ట్ పాలసీ ఎన్నో రకాలుగా ప్రయోజ నకరం అని అన్నారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హిల్ట్ పాలసీ వల్ల ప్రభు త్వానికి ఆదాయం కూడా వస్తుందని తెలియజేశారు. ఏం చేసినా ప్రభుత్వా న్ని తప్పు పట్టాలనే ధోరణి నేతల్లో కనిపిస్తోందని విమర్శించారు. వచ్చే ఆదాయాన్ని సంక్షేమ, అభివృద్ధి పనులకు ఉపయో గిస్తామని తెలియజేశారు. కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్ పై కూడా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ప్రతి పక్ష నేతలపై మండిపడ్డారు. విభజన చట్టం ప్రకారం నిర్మించాల్సిన విద్యుత్ ప్లాంట్ ఎందుకు పూర్తి చేయలేదో చె ప్పాలని ఉత్తమ్ ప్రశ్నించారు. భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కాలం చెల్లి న పద్ధతిలో గత ప్రభుత్వం చేపట్టిం దని, సబ్ క్రిటికల్ పద్ధతి వల్ల ఆర్థిక ంగా, పర్యావరణ పరంగా తీవ్రమైన నష్టం కలుగుతుందని ధ్వజమెత్తారు.

# శ్రీలంక తీరంలో కేంద్రీకృతమైన తుపాన్

### తుఫాన్‌కు దిత్వాహ్‌గా నామకరణం

### మత్స్యకారులను అప్రమత్తం చేసిన అధికారులు

### ఎపిలో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక

**విశాఖపట్నం, అక్షరకలం ప్రతినిధి**

నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో తీవ్ర వాయుగుండం.. తుపానుగా మారిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపానుకు 'దిత్వాహ్'గా యెమన్ దేశం నామకరణం చేసినట్టు అధికారులు తెలిపారు. ఉత్తర తమిళనాడు–పుదుచ్చేరికి ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా తీరం వైపు గడిచిన 6 గంటల్లో గంటకు 15 కి.మీ వేగంతో తుపాను కదులు తోందని పేర్కొన్నారు. దిత్వాహ్ తుపాను శ్రీలంక ట్రింకోమలీకి 200 కి.మీ, పుదుచ్చేరికి 610 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 700 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీంతో రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో రెండో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈనెల 30న ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఆయా జిల్లాల్లో 20 సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శ్రీలంకను అనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడింది. ఈ మేరకు విశాఖపట్నంలోని తుఫాన్ హెచ్చరికల కేంద్రం ఉన్నతాధికారి జగన్నాథ కుమార్ వెల్లడించారు. ఈ తుఫాన్ కారణంగా రానున్న వారం రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు.. మరికొన్ని ప్రదేశాల్లో భారీ వర్షాల నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమయంలో తీరం వెంబడి గరిష్టంగా 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. కాబట్టి సముద్రంలో వేటకు వెళ్ళ వద్దని మత్స్యకారులను హెచ్చరించారు. తీరం వెంబడి ఉన్న పోర్టులో రెండో నెంబరు ప్రమాద హెచ్చరికను జారీ చేశామని జగన్నాథ కుమార్ వివరించారు. ఇక దిత్వా తుఫాన్ కారణంగా.. శనివారం నుంచి సోమవారం వరకు అంటే.. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయిన అంచనా వేస్తున్నారు. 29వ తేదీన అన్నమయ్య, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ఇక 30వ తేదీన నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం, వైఎస్ఆర్ కడప జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. తెలంగాణలో పూర్తిగా భిన్న పరిస్థితులు ఉన్నాయి. మొన్నటి వరకు తెలంగాణలో చలి తీవ్రత అధికంగా ఉంది. కానీ గత నాలుగు రోజులుగా ఈ తీవ్రత తగ్గింది.

# అబద్ధాలకు అంబాసిడర్ కెటిఆర్

### అబద్ధపు ప్రచారాలతో ప్రజలు ఏమార్చే రకం

### బిసి రిజర్వేషన్లపై చేస్తున్న వ్యాఖ్యలు సత్యదూరం

### కెటిఆర్ వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 17 శాతానికి తగ్గించిందన్న బిఆర్ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యలను మంత్రి సీతక్క తిప్పికొట్టారు. అబద్ధపు ప్రచారాలతో ప్రజలను ఏమార్చలేరని గట్టిగా జవాబు ఇచ్చారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. అబద్ధాలకు అంబాసిడర్‌గా మారి కేటీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని బీసీలు విశ్వసించరని తెలిపారు. కేటీఆర్ ప్రచారం చేస్తున్నట్లుగా బీసీల రిజర్వేషన్‌లు ఎక్కడా తగ్గలేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు తగ్గించి గొంతు కోసిందే బీఆర్ఎస్ అని ఆరోపించారు. 2014లో జరిగిన స్థానిక ఎన్నికల్లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందని.. కానీ 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించిందని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను తగ్గించి తడిబట్టతో బీసీల గొంతు కోసింది బీఆర్ఎస్ అంటూ విరుచుకుపడ్డారు. ఇప్పుడు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. గత స్థానిక ఎన్నికల్లో రాష్ట్రం యూనిట్‌గా సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు చేశారని.. కానీ ఆ విధానాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టిందన్నారు. సర్పంచుల రిజర్వేషన్ల ఖరారుకు రాష్ట్రం యూనిట్‌గా కాకుండా మండలాన్ని యూనిట్‌గా తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. అందుకోసం ప్రత్యేకంగా డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కూడా చెప్పిందని సుప్రీం తీర్పును మంత్రి గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి, దాని సిఫార్సు మేరకు మండలం యూనిట్‌గా సర్పంచుల రిజర్వేషన్ల నిర్ణయం జరిగిందన్నారు. ఆయా మండలాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభాను బట్టి సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయని తెలిపారు. అందుకే కొన్ని మండలాల్లో రిజర్వేషన్లు పెరిగినట్లుగా, మరికొన్ని మండలాల్లో తగ్గినట్లుగా పైకి కనిపిస్తున్నా, స్టేట్ యూనిట్‌గా చూస్తే ఎక్కడా రిజర్వేషన్లు తగ్గలేదని వెల్లడించారు. ఏ మండలంలో కూడా రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండరాదని సుప్రీంకోర్టు ఆదేశించిందన్నారు. రిజర్వేషన్ల ఖరారులో సుప్రీంకోర్టు తీర్పులను అమలు చేశామని వివరించారు. సుప్రీం తీర్పును అపహాస్యం చేసినట్లుగా కేటీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కుల గణన చేపట్టి పక్కాగా రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని తెలిపారు. కుల గణనలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం, బీసీ రిజర్వేషన్లపై సన్నాయి నొక్కులు నొక్కుతోందని వ్యాఖ్యలు చేశారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామని... అందుకోసం అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం చేశామని.. జంతర్ మంతర్‌లో స్వయంగా సీఎం నేతృత్వంలో ధర్నా చేపట్టామని మంత్రి అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా, కాంగ్రెస్‌ను విమర్శిస్తూ బీజేపీ బీ టీంగా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ అమలు చేస్తోందన్నారు. బీసీలకు 42 శాతం సీట్లు బీఆర్ఎస్ ఇస్తుందా లేదా చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.

# ఎస్సీ,ఎస్టీలకు మాదిరి దివ్యాంగులకు రక్షణ

### కఠిన చట్టాలు అవసరమన్న సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ,**

దివ్యాంగులకు కూడా రక్షణ కవచం ఉండాలని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. వారినికించపరిచే వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఎస్సీ/ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సుప్రీం కోర్టుపేర్కొంది. ఈ దిశగా ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించింది. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. కండరాల క్షీణత సమస్యపై అవగాహన కల్పిస్తూ బాధితులతో కలిసి ఓ ప్రదర్శన నిర్వహించాలని ఈ సందర్భంగా సమయ్ రైనాకు సుప్రీం కోర్టు సూచించింది. ఓ ఆన్‌లైన్ షోలో వెన్నెముక కండరాల క్షీణతతో బాధపడుతున్న ఓ చిన్నారికి అవసరమైన ఔషధాల గురించి ప్రస్తావిస్తూ వారిని కించపరిచే విధంగా సమయ్ రైనా మాట్లాడాడు. ఈ షోలో పాల్గొన్న వారిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ అరుదైన వ్యాధిపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆ షోలో పాల్గొన్న వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు సమయ్ రైనా క్షమాపణలు చెప్పాడు. రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీం కోర్టు నేడు విచారించింది. బాధితుల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్.. కమెడియన్ వ్యాఖ్యలు చిన్నారులను కించపరిచేలా ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు.

# రాజకీయాల్లో గెలుపోటములు సహజం

### మళ్లీ గెలుస్తాం...కెసిఆర్‌ను సిఎంను చేస్తాం

### అసలు యుద్ధం 2028లో ఉంటుంది

### తెలంగాణ భవన్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ గెలుస్తాం..అధికారంలోకి వస్తామని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఎపిలో కల్వకుర్తిలో ఎన్టీఆర్ కూడా ఓడిపోయారని ఆయన గుర్తుచేశారు. అసలు యుద్ధం 2028లో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల సమక్షంలో బయట పెడుదామని పిలుపు నిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బానిసత్వం లేని ఒకే ఒక్క పార్టీ గులాబీ పార్టీ అని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 లక్షల ఎకరాలకు కేసీఆర్ సాగునీరు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి 660 మీటర్ల ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టులను కేసీఆర్ చేపట్టారని అన్నారు. గొలుసుకట్టు రిజర్వాయర్లను 90 శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. ఒక పంపును కూడా కేసీఆర్ ప్రారంభించారని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. కరెంట్ కష్టాలతో ఎంతమంది చనిపోయారో మీకంతా తెలుసని కేటీఆర్ గుర్తుచేశారు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఇచ్చినా.. ఆరు గంటలే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో దొంగలు కొట్టే సమయంలో కరెంటు ఇచ్చేవారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు రాలేదని రేవంత్ రెడ్డే చెప్పాడని అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ, సాగునీరు తెచ్చుకున్నామని తెలిపారు. రైతుకు పెట్టుబడి రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. మన పార్టీ నాయకుల అనైక్యతతోనే ఓడిపోయామని కేటీఆర్ అన్నారు. మనం చేసిన పనులు సరిగ్గా చెప్పుకోలేదని తెలిపారు. సోషల్‌మీడియాలో చెప్పిన అబద్ధాలను ప్రజలు నమ్మారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93వేల కోట్ల ఖర్చు అయ్యిందని.. కానీ రాహుల్ గాంధీ వచ్చి రూ.లక్ష కోట్ల కుంభకోణం అంటే ప్రజలు నమ్మారని అన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీల గారడిలో పడి మోసపోయారని తెలిపారు. కల్వకుర్తిలో ఆస్పత్రి లేదని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతున్నాడని.. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ బాధ్యుడా అని నిలదీశారు. 420 హామీలను కాంగ్రెస్ నాయకులు తుంగలో తొక్కారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పుడు ఏం చేశావని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తే ఫ్రీ బస్సు అంటున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ అంటూ పురుషులకు డబుల్ రేట్లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టేసరికి కేసీఆర్ గుర్తుకొచ్చిండు అని కేటీఆర్ అన్నారు. ఏ ఊళ్లో అయినా పది మంది గుమిగూడితే.. తొందరగా కేసీఆర్‌ను తెచ్చుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు.





# ప్రపంచానికే ఆదర్శం మన యువత..

### వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది: ప్రధాని మోదీ

### భారత జెన్–జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు

### వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని

### అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు

### దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్

### యాప్‌ల నుంచి డీప్–టెక్ వైపు యువత అడుగులు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

భారత యువత, ముఖ్యంగా జెన్–జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సాను కూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్– 'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్–జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మ విశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తు చేశారు. దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కార ణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొని యాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నా యని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్–టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# రైతులపై మొసలి కన్నీరు ఆపండి

### మీ ఐదేళ్ల పాలనలో ఎలా ఉండేదో తెలుసు

### రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాం

### 24గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తున్నాం

### వైసిపి నేతల విమర్శలను తిప్పికొట్టిన మంత్రి నాదెండ్ల

**విజయవాడ, అక్షరకలం ప్రతినిధి**

ఐదేళ్ల పాటు రైతులను కనీసంగా కూడా పట్టించుకోని వైకాపా ఇప్పుడు రైతుల గురించి మొసలి కన్నీరు కార్చడం వింతగా ఉందని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ధాన్యం సేకరణ మొదలు, వారికి వివిధ రకాల సాయం అందించడంలో గత ఐదేళ్లలో ఎలా ఉండేదో రైతులే చెబుతారని అన్నారు. రైతులకు రూపాయి నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ మంత్రి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 24 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని.. అయినా వైసీపీ నేతలు అన్యాయంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.1674 కోట్లు బకాయిలు పెట్టి పారిపోయిన వైసీపీ నేతలా రైతుల పక్షాన మాట్లాడేది అంటూ ÷ర్ అయ్యారు. ఇప్పటి వరకు 8 లక్షల 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. కృష్ణా జిల్లాలో లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం రికార్డ్ అని తెలిపారు. గోదావరి జిల్లాల నుంచి లక్ష టన్నుల పైనే ధాన్యం సేకరించామని చెప్పారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారని.. వారి మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ నేతలు నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో కృష్ణా జిల్లాలో 2022–23 ఖరీఫ్‌లో కేవలం 13వేల 560 మెట్రిక్ టన్నులు ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. 2023–24లో 16 వేల 978 మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారని తెలిపారు. తాము మాత్రం లక్షా 7 వేల 960 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని చెప్పుకొచ్చారు. ఖరీఫ్, రబీలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాల్లో ట్రాన్స్ పోర్టు వాహనాల బకాయిలు నేడు రూ.9 కోట్లు చెల్లించామని మంత్రి చెప్పారు. 7 కోట్ల 53 లక్షల గోనె సంచులను ఏర్పాటు చేశామన్నారు. సీఎం సూచనలతో లక్ష సంచులు అదనంగా సిద్ధంగా ఉంచామని తెలిపారు. మూడు నెలల్లో జరగాల్సిన పక్రియ.. వాతవరణంలో వచ్చిన మార్పులతో ముందే ధాన్యం సేకరించామని చెప్పుకొచ్చారు. రైతుల ఆందోళనను గుర్తించి.. ప్రభుత్వం చాలా వేగంగా స్పందించిందన్నారు. రైతులు కూడా అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నామంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కు త్వరలో కార్యరూపం

## హైదరాబాద్-చెన్నై బుల్లెట్ ట్రైన్

హైదరాబాద్,

చెన్నై- హైదరాబాద్ వాసుల బుల్లెట్ రైలు కల త్వరలో సాకారం కానుంది. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు మార్గం ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ నివేదికను దక్షిణ మధ్య రైల్వే తమిళనాడు ప్రభుత్వానికి సమర్పించింది. ఇది ఇంటర్ సిటీ ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నైకి రైలు ప్రయాణానికి దాదాపు 12 గంటలు పడుతోంది. కొత్త హైస్పీడ్ మార్గం అందుబాటులోకి వస్తే ఈ సమయం గణనీయంగా తగ్గి కేవలం 2.20 గంటలకు చేరుకుంటుంది.తమిళనాడు ప్రభుత్వం కోరిక మేరకు గతంలో గూడూరు మీదుగా ఉన్న ప్రణాళికను మార్చి తిరుపతిలో స్టేషన్‌ను చేర్చారు. తమిళనాడు రాష్ట్ర పరిధిలో మొత్తం రెండు స్టేషన్లు ప్రతిపాదించారు. తమిళనాడులో చెన్నై సెంట్రల్, చెన్నై రింగు రోడ్డు స్టేషన్ ఉంటాయి. అయితే వాణిజ్య, రవాణా సౌలభ్యం కోసం, రైల్వే శాఖ ప్రతి స్టేషన్ చుట్టూ దాదాపు 50 ఎకరాల స్థలాన్ని కోరింది.సమగ్ర ప్రాజెక్టు నివేదికపై ప్రభుత్వ ఆమోదం లభించిన నెలలోపు తుది నిర్ణయం తీసుకుంటామని చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ తెలిపింది. ఈ హైస్పీడ్ నెట్‌వర్క్ నిర్మాణంలో తమిళనాడు పరిధిలో 12 కి.మీ.ల సొరంగ మార్గం ఉండనుంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 223.44 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇందులో అటవీ భూమి లేదని రైల్వే అధికారులు ధృవీకరించారు. ఈ మార్గం దాదాపు 65 రోడ్లు, 21 హైటెన్షన్ విద్యుత్తు లైన్లను దాటాల్సి ఉంటుంది. ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ నిర్వహించిన సర్వేల ఆధారంగా ఈ అలైన్‌మెంట్ రూపొందించారు.దక్షిణాదిన ప్రణాళికలో ఉన్న రెండు హైస్పీడ్ మార్గాలలో ఇది ఒకటి కాగా, రెండోది హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌గా ఉంది. భూసేకరణపై జాప్యాన్ని నివారించేందుకు త్వరగా స్థలాల ఖరారు చేయాలని రైల్వేశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

# వాయుగుండంగా మారిన తీవ్ర అల్పపీడనం

## పశ్చిమ వాయువ్య దిశగా పయనం

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్ష సూచన

హైదరాబాద్,

తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ%-%వాయువ్య దిశలో కదిలి మరింతగా బలపడనుంది. మధ్య బంగాళాఖాతానికి చేరే క్రమంలో బలహీనపడనుంది. అటు బుధ, గురువారాల్లో వాయుగుండం దిశపై మరింత స్పష్టత లభించే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే శ్రీలంక%-%నైరుతి బంగాళాఖాతం పరిసరాల్లో మరొక అల్పపీడనం ఏర్పడింది. బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. తర్వాతి 24 గంటల్లో ఇది కూడా వాయుగుండంగా బలపడే ఛాన్స్ ఉందన్నారు. రెండు వాయుగుండాలు ఉత్తర తమిళనాడు తీరం దిశగా కదలనున్నాయని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత కోస్తాంధ్ర వైపునకు చేరుకుని బలహీనపడనున్నాయి. నవంబర్ 30, డిసెంబర్ 1న తెలంగాణలో అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.మరోవైపు వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో చలి తగ్గింది. మెదక్‌లో 13.8 డిగ్రీలు, పటాన్ చెరువులో 14.4 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 14.7 డిగ్రీలు, హయత్ నగర్‌లో 15 డిగ్రీలు, రాజేంద్రనగర్‌లో 17 డిగ్రీలు, హనుమకొండలో 17.5 డిగ్రీలు, రామగుండంలో 17.5 డిగ్రీలు, నిజామాబాద్‌లో 17.6 డిగ్రీలు, దుండిగల్‌లో 17.7 డిగ్రీలు, నల్లగొండలో 18.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 18.2 డిగ్రీలు, హకింపేట్‌లో 18.7 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 19.1 డిగ్రీలు, ఖమ్మంలో 20.4 డిగ్రీలు, భద్రాచలంలో 20.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఏపీపై కూడా వాయుగుండం ప్రభావం పడనుంది. రేపటి నుంచి మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లరాదని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. సముద్రంలో వేటకు వెళ్లినవారు వెంటనే తిరిగి ఒడ్డుకి రావాలని సూచించింది. వాతావరణ ప్రభావంతో నవంబర్ 29 %-% డిసెంబర్ 2 వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురుస్తాయంది. రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలంది.

# రక్షణ సామర్థ్యాన్ని బలోపేతానికి తైవాన్ చర్యలు

## 40 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్ కేటాయింపు

న్యూఢిల్లీ,

చైనా నుంచి ముప్పు తీవ్రమవుతున్న వేళ, తైవాన్ తన రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేసుకునేందుకు సంచలన నిర్ణయం తీసుకుంది. రాబోయే ఎనిమిదేళ్లలో రక్షణ రంగం కోసం 40 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 3.3 లక్షల కోట్లు) భారీ బడ్జెట్‌ను కేటాయిస్తున్నట్లు అధ్యక్షుడు విలియం లాయ్ చింగ్-తె ప్రకటించారు. టెక్నాలజీ, ఆవిష్కరణలతో 'అభేద్యమైన తైవాన్'ను నిర్మించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. చైనాతో విభేదాల కారణంగా గత దశాబ్ద కాలంగా డిఫెన్స్ రంగంపై తైవాన్ భారీగా ఖర్చు చేస్తోంది. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి నేపథ్యంలో గత కొన్నేళ్లుగా తైవాన్ తన రక్షణ వ్యయాన్ని పెంచుతోంది. ఈ క్రమంలో, 2027 నాటికి చైనాను ఎదుర్కొనేందుకు తమ సైన్యం అత్యున్నత స్థాయి యుద్ధ సన్నద్ధతను సాధిస్తుందని లాయ్ బుధవారం తెలిపారు. అమెరికా అధికారులు కూడా చైనా సైనిక చర్యకు ఇదే సమయాన్ని అంచనా వేస్తున్నట్లు గతంలో పేర్కొనడం గమనార్హం. "ప్రజాస్వామ్య తైవాన్‌ను శాశ్వతంగా కాపాడగల రక్షణ సామర్థ్యాలను నెలకొల్పడమే మా అంతిమ లక్ష్యం" అని లాయ్ వాషింగ్టన్ పోస్ట్ పత్రికలో రాసిన వ్యాసంలో పేర్కొన్నారు. ఈ అదనపు నిధులను అమెరికా నుంచి కొత్త ఆయుధాల కొనుగోలు, అసమాన యుద్ధ తంత్రాలను మెరుగుపరచుకోవడం, 'టి-డోమ్' అనే బహుళ-స్థాయి గగనతల రక్షణ వ్యవస్థ అభివృద్ధికి వెచ్చించనున్నట్లు ఆయన వివరించారు. తైవాన్ నిర్ణయాన్ని ఆ దేశంలోని అమెరికా రాయబారి రేమండ్ గ్రీన్ స్వాగతించారు. మరోవైపు, 'బాహ్య శక్తుల' ఒత్తిడితోనే తైవాన్ ఈ నిర్ణయాలు తీసుకుంటోందని చైనా ఆరోపించింది. అయితే, ఈ బడ్జెట్ ప్రతిపాదనకు పార్లమెంటులో ఆమోదం లభించడం అంత సులభం కాదు. చైనాతో సత్సంబంధాలను కోరుకునే ప్రధాన ప్రతిపక్షమైన క్యుమింటాంగ్ పార్టీ, బడ్జెట్‌ను వ్యతిరేకిస్తోంది. ఇంత భారీ మొత్తంలో ఖర్చు చేసేందుకు తైవాన్ వద్ద డబ్బు లేదని ఆ పార్టీ నేతలు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో, అంతర్గత రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటూనే తైవాన్ తన రక్షణ వ్యూహాన్ని ముందుకు తీసుకెళుతోంది.

# హైదరాబాద్‌లో బోర్డు తిప్పేసిన ఐటీ సంస్థ

## ఒక్కో విద్యార్థి నుంచి రూ.3 లక్షలు వసూలు

## సుమారు 400 మంది నుంచి డబ్బులు వసూలు

హైదరాబాద్,

హైదరాబాద్ నగరంలో మరో ఐటీ సంస్థ బోర్డు తిప్పేసింది. ఉద్యోగాల పేరిట ఒక్కో విద్యార్థి, నిరుద్యోగి నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేసి కంపెనీ డైరెక్టర్ పరారైనట్లు తెలుస్తోంది. మాదాపూర్‌లోని ఎన్ఎస్ఎన్ ఇన్ఫోటెక్ కంపెనీ సుమారు 400 మంది నుంచి డబ్బులు వసూలు చేసింది.రూ.3 లక్షలు చెల్లిస్తే శిక్షణ ఇచ్చి, ఉద్యోగం ఇస్తామని ఈ సంస్థ నమ్మబలికింది. దీంతో వందలాది మంది డబ్బులు చెల్లించారు. విద్యార్థులను మోసం చేసి వసూలు చేసిన డబ్బులతో కంపెనీ డైరెక్టర్ స్వామినాయుడు పరారయ్యాడు. దీంతో బాధితులు సైబరాబాద్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేశారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన

## బీఆర్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

హైదరాబాద్,

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రాక్షస పాలన కొనసాగుతుందని, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ చట్టంలోని నిబంధనలను బేఖాతరు చేసి కాంగ్రెస్ నేతలు దుశ్చర్యలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కొనసాగేది ప్రజా పాలన కాదని.. ప్రజా ప్రతీకార పాలన.. పోలీసు రాజ్యమని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి అనుచరులు మంత్రి సురేఖ ఓఎస్డీ సుమంత్ తో కలిసి దక్కన్ సిమెంట్ యజమానులను గన్నుతో బెదిరిస్తే వారిని కాపాడేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీపీకి లేఖ రాయగా రాత్రికి రాత్రే మంత్రి ఉత్తమ్, సీఎం రేవంత్‌లు టాస్క్‌ఫోర్స్ పోలీసులను మంత్రి సురేఖ ఇంటికి పంపించిన విషయం వాస్తవం కాదా ఆయన ప్రశ్నించారు. అయినప్పటికీ సుమంత్ ని అరెస్ట్ చేయలేదన్నారు. అలాంటప్పుడు చేయని నేరానికి అకారణంగా ఐదు రోజులు కర్ల రాజేశ్ పోలీసుల రిమాండ్‌లో ఉంటే ఈ నియోజకవర్గానికి బాధ్యత వహించే మంత్రి ఉత్తమ్ ఎందుకు లేఖ రాయలేదని ఆయన విమర్శించారు. డిసి బసు కేసును అనుసరించి కేసు తీర్పు ప్రకారం రాజేశ్ తల్లిని తన కుమారుడితో ఎందుకు కలవనీయలేదని ఐదు రోజుల పాటు నిందితుడిని పోలీస్ స్టేషన్‌లో ఉంచకూడదని వారికి తెలియదా అన్నారు. ఆర్టికల్ 21 ప్రకారం రాజేశ్‌ని ఎందుకు కాపాడలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో పేదల జీవితాలు లాకప్‌లోనే తెల్లారుతున్నాయన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పేరు చెప్పాలని రాజేశ్‌ను పోలీసులు చిత్రహింసలు పెట్టారని అందువల్లే ఆయన మృతి చెందారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎత్తిపోతల పథకానికి రూ.5 కోట్ల ప్రాజెక్టును రాత్రికి రాత్రే రూ.50 కోట్లకు పెంచడం అవినీతి కాక మరేమిటన్నారు. ఏమాత్రం ప్రణాళిక లేకుండా కొడంగల్ నారాయణపేట ప్రాజెక్ట్‌కు రూ.4 వేల కోట్లు కేటాయించారని ఈ అంశంలో సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయలేదన్నారు.



ఎస్ఎల్‌బీసీ దుర్ఘటనలో 8 మంది సజీవ సమాధి అయ్యారని, ఇందుకు మంత్రి ఉత్తమ్‌పై కేసు పెట్టలేదన్నారు. రాజేశ్‌కు నేర చరిత్ర లేదని అతనొక్కడే కుటుంబానికి ఆధారమని, త్వరలో ఇల్లు నిర్మాణం చేయిస్తానని తెలిపారు. న కుమారుడి ఆరోగ్యం బాగాలేదని రాజేశ్ తల్లి ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్తానని పోలీసుల ఎదుట నెత్తి నోరు బాదుకున్నప్పటికీ పోలీసులు వినలేదని, నాణ్యమైన వైద్యం అందించకుండా చంపారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆయనను అప్రూవర్‌గా తీసుకుని కేసును విచారించాల్సింది పోయి ఏకంగా చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని జీవించే హక్కును కాపాడుతానని చెబుతుంటే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రతిరోజు ప్రజా పాలన ఇందిరమ్మ పాలన అంటూ పేదలను చంపుతున్నారని, జీవించే హక్కును కాలరాస్తున్నారని మండిపడ్డారు. చేవెళ్ల సాక్షిగా దళితులను బాగా చూసుకుంటామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో వాగ్దానం చేయించి ఈరోజు ప్రాణాలు తీస్తున్నారన్నారు. ,292 ఎకరాల భూమిని ఆగమేఘాల మీద పాలసీ పేరుతో రూ.5 లక్షల కోట్ల కుంభకోణం చేసి ఆ భూమిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధికులకు కట్టబెట్టారన్నారు. కావాలనే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీకి చెందిన పేద వర్గాల అధికారులను ఏసీబీ అధికారులు అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారని అందులో భాగమే సూర్యాపేట ప్రాంతానికి చెందిన అంబేద్కర్ అని అధికారి అరెస్ట్ అని పేర్కొన్నారు. బడుగు వర్గాల అధికారులపై ఏసీబీ అధికారులు అక్రమ కేసులు బనాయిస్తుంటే ఆ సామాజిక వర్గాలకు చెందిన మంత్రులు అడ్లూరి భట్టి, వివేక్, రాజనర్సింహ ఏం చేస్తున్నారని దుయ్యబట్టారు. చిలుకూరు ఎస్ఐపై హత్యా నేరం కేసు నమోదు చేయాలని, రాజేశ్ మృతదేహానికి రీపోస్ట్‌మార్టం నిర్వహించాలన్నారు. గ్రేహౌండ్స్ తరహాలో ఎస్సీ సబ్ ఎ÷-లాన్ నిధులతో ప్రత్యేక రక్షణ దళం ఏర్పాటు చేయాలని, ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీల కోసం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, బాధితులకు లైసెన్స్ వెపన్స్ ఇచ్చి శిక్షణ ఇవ్వాలన్నారు. నిజాయితీ చూపిన ఎస్సీ, ఎస్టీ అధికారులకు ఆక్సిలరీ ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ÷ాజేశ్ కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో పాటు రాజేశ్ కుటుంబానికి 5 ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, తల్లికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. రాజేశ్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు అన్ని కుల సంఘాలు, ప్రజా సంఘాలు బావ సారూప్యం కలిగిన సంఘాలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

నిజామాబాద్,

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి పిలుపునిచ్చారు. అలాగే 29న నిర్వహించే దీక్షా దివస్' ను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అధికార పార్టీ తంటాలు పడుతోందని, బీసీ రిజర్వేషన్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 42 శాతం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ చివరికి పంచాయతీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా లేకుండా



చేసిందని ధ్వజమెత్తారు. ఇది ముమ్మాటికీ బీసీలకు ద్రోహం చేయడమేనని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీలను అమలుచేయలేక, ఎన్నికలకు వెళ్లే ధైర్యంలేక న్యాయస్థానం చెప్పేవరకు చేసుకుందని విమర్శించారు. అందుకే పార్టీ గుర్తులు లేని పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తోందని, ఎవరు గెలిచినా తమవాళ్లే అని చెప్పుకోవడం కోసం ఈ తతంగం చేస్తోందని ధ్వజమెత్తారు. ఉమ్మడి జిల్లాలో గులాబీ పార్టీకి మంచి పట్టుందని, స్థానిక ఎన్నికలతో పాటు మళ్లీ అసెంబ్లీ ఎన్నికలొచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని తేల్చిచెప్పారు. 29న జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్లలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన మోసపు హామీలను అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత పదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో ఓట్లను అభ్యర్థించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు అమలు చేయక పోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా లారీకి 1.5 క్వింటాలు కోతలు పెట్టి వేధిస్తున్నారన్నారు. కేసీఆర్ 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారని, రేవంత్ ప్రభుత్వం మాత్రం సంఘబంధ సభ్యులకే చీరెలు పంపిణీ చేస్తుండడంతో హహిళలు గ్రామాల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు కాలయాపన చేయడంతో గ్రామాలు నిర్వీర్యం అయ్యాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సర్వేలో బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు మొగ్గు చూపుతున్నట్లు తేలిందన్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యమత్యంగా పనిచేసి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించు కోవాలని పేర్కొన్నారు.

# చెక్ డ్యామ్ ధ్వంసంపై విచారణ ముమ్మరం

జమ్మికుంట,

జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలోని మానేరు వాగు పై నిర్మించిన కొత్త చెక్ డ్యామ్ ధ్వంసం అయింది. ఇసుక మాఫియా బ్లాస్టింగ్‌తో ధ్వంసం చేసినట్లు ఇరిగేషన్ అధికారులు అనుమానిస్తున్నారు. ఇటీవల నిర్మాణం పూర్తయి, ప్రారంభోత్సవానికి ముందే ఈ టన జరిగింది. 90 మీటర్ల పొడవు పగుళ్లు, మూడు చోట్ల బ్రీచ్‌లు ఏర్పడ్డాయి. ప్రభుత్వానికిరూ. 3 కోట్ల ఆస్తి నష్టం జరిగిందని ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటన ద్వారా 3,000 ఎకరాల ఆయకట్టు ప్రభావితమవుతుందని, వెంటనే 100 ఎకరాల్లో పంటలు నాశనం కావచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫోరెన్సిక్ టీమ్, నిపుణులు స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రకారం అక్రమ ఇసుక వ్యాపారానికి ఈ చెక్ డ్యాం అడ్డంకిగా మారిందన్న కారణంతో పేల్చేశాని భావిస్తున్నారు రోజుకు 300-400 ట్రాక్టర్లు, ట్రక్‌లతో హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు ఇసుక రవాణా చేస్తున్న మాఫియా, నీటి నిల్వ కారణంగా ఇసుక తవ్వలేకపోవడంతో జిలెటిన్ స్టిక్‌లు, డిటోనేటర్‌లతో బ్లాస్టింగ్ చేసినట్లు అనుమానిస్తున్నారు. ఇది సహజ కారణాల వల్ల కాదు, ఉద్దేశపూర్వకంగా పేల్చినట్లు కనిపిస్తోంది. మూడు చోట్ల 90 మీటర్ల పొడవు పగుళ్లు, బ్రీచ్‌లు ఏర్పడ్డాయి అధికారులు ప్రకటించారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ దర్యాప్తు కొనసాగుతోందని చెబుతున్నారు. హైదరాబాద్ లోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నుంచి టీమ్ నవంబర్ 24న స్థలాన్ని పరిశీలించింది. సహజ కారణాలా, ఉద్దేశపూర్వక బ్లాస్టింగ్ కావడమా అని నిర్ధారించడానికి సాంపిల్స్ సేకరించారు. కరీంనగర్ కలెక్టర్, పోలీస్ కమిషనర్ కూడా స్థలాన్ని పరిశీలించి, రైతుల ఆందోళనలను విన్నారు. ఈ ఘటనపై రాజకీయ కలకలం రేగింది. బీఆర్ఎస్ మాజీ మంత్రి టి. హరీశ్ రావు, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, డాక్టర్ కె. సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు డి. మనోహర్ రెడ్డి, ఆర్. బాలకిషెన్, ఎస్. రవి శంకర్‌లు నవంబర్ 25న స్థలాన్ని పరిశీలించారు. కాంగ్రెస్ ఇసుక మాఫియా పేల్చింది. మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్‌కు కూడా ఇదే కారణమా అని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేసి, నిందితులపై చర్యలు తీసుకోవాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. నిర్మాణ లోపమైతే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌ను బ్లాక్‌లిస్ట్ చేయాలని, టెండర్లు రద్దు చేయాలని కోరారు. బీజేపీ ఎంపీ బండి సంజయ్ కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.చెక్ డ్యామ్ కూలిపోవడంపై పరిశీలనకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జమ్మికుంటలోని తనుగుల-గుంపుల చెక్ డ్యామ్‌లో విస్తృత నిర్మాణ లోపాలు, చెక్ డ్యామ్‌లు కూలిపోవడం పెద్ద సమస్య అన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుంది.

# ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో బురఖా వివాదం

## నిబంధనలపై మహిళా సెనేటర్ వినూత్న నిరసన

న్యూఢిల్లీ,

ఆస్ట్రేలియా పార్లమెంట్ లో బురఖాపై వివాదం నెలకొంది. దేశంలో బురఖాను నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఓ మహిళా సెనేటర్ బురఖా ధరించి పార్లమెంట్ కు హాజరుకావడంపై తోటి సభ్యులు అభ్యంతరం తెలిపారు. బురఖాను నిషేధించాలన్న ఆమె ప్రతిపాదనను తిరస్కరించారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన స్పీకర్.. సదరు సెనేటర్ ను మూడు నెలల పాటు సస్పెండ్ చేశారు.ఆస్ట్రేలియాలో బురఖాను, ముఖాన్ని పూర్తిగా కప్పి ఉంచే వస్త్రాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ సెనేటర్ పౌలిన్ హాన్ సన్ (71) పార్లమెంట్ లో ఓ బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ బిల్లుపై చర్చకు కూడా తోటి సెనేటర్లు అంగీకరించకపోవడంపై మండిపడ్డ హాన్ సన్.. దీనికి నిరసనగా తల నుంచి పాదం వరకు కప్పి ఉంచే బురఖా ధరించి పార్లమెంట్ కు వచ్చారు. అయితే, బురఖాలో సమావేశాలకు హాజరుకావడం పార్లమెంట్ తో పాటు తోటి సెనేటర్లను అవమానించడమేనని, హాన్ సన్ తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని మిగతా సెనేటర్లు విమర్శించారు. హాన్ సన్ తీరుపై స్పీకర్ కూడా మండిపడ్డారు. వెంటనే సభకు క్షమాపణ చెప్పాలని ఆదేశించారు. దీనికి హాన్ సన్ ససేమిరా అనడంతో స్పీకర్ ఆమెను ఫిబ్రవరి వరకూ సస్పెండ్ చేశారు.

# మరోసారి తగ్గిన బంగారం ధరలు

న్యూఢిల్లీ,

: గోల్డ్ లవర్స్ గుడ్ న్యూస్ అని చెప్పాలి. ఎందుకంటే.. గత రెండు, మూడు రోజులుగా బంగారం ధరలు తగ్గుతూ వస్తున్నాయి. పసిడి పరుగులు కాస్త తగ్గించినట్టుగా కనిపిస్తుంది. ఏడాది ఆరంభం నుండి ప్రజల్ని బెంబేలెత్తిస్తూ పరిగెత్తిన పసిడి ఇప్పుడు మెల్లిగా దిగివస్తున్నట్టుగా కనిపిస్తుంది. గత మూడు రోజులుగా బంగారం ధర తగ్గుతూ వచ్చింది. నవంబర్ 24 సోమవారం 24క్యారెట్ల బంగారం 10గ్రాములు రూ. 1,25,130 ఉండగా, అది స్వల్పంగా తగ్గింది. ఈ రోజుకు 1,25,120కి తగ్గింది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,660 పలుకుతోంది. అదే 22 క్యారెట్ల ధర రూ.1,15,190 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,70,900 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14690 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,62,900 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,270, 22 క్యారెట్ల ధర రూ.1,14,840 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,62,900 లుగా ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,840, 22 క్యారెట్ల ధర రూ.1,15,350 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14,690 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. కేరళలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14,690 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14,690 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,120, 22 క్యారెట్ల ధర రూ.1,14,690 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,70,900 లుగా ఉంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# రాజకీయ రణక్షేత్రాలుగా గ్రామాలు !

గ్రామాల్లో మళ్లీ సందడి మొదలయ్యింది. పంచాయతీ ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ హడావిడి జోరందుకుంది. పార్టీ రహితంగానే ఎన్నికలు జరగనున్నప్పటికీ అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే సర్పంచ్ పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో గ్రామాలు ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా పల్లె పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదలైంది. మూడు విడుతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించగా, మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. మూడు దశల్లో నిర్వహించే గ్రామ పంచాయతీల పేర్లను యంత్రాంగం ఖరారు చేసింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సన్నద్ధమైంది. కాగా, దాదాపు 20 నెలల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి.

ఇవి పార్టీ రహితమే అయినా, పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అయితే ఇప్పటికే ఓసారి సర్కారు చేసిన హడావుడిని నమ్మి ఆశావహులు, భారీగా ఖర్చు చేసి షెడ్యూల్ రద్దు కావడంతో నిరాశ చెందారు. ఇప్పుడు మరోసారి షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో తలమునకలయ్యారు. కోర్టులో కేసు ఉందని తెలిసినా సర్కారు చేసిన హడావుడిని నమ్మిన ఆశావహులు, ఇప్పటికే తమ ప్రయత్నాల్లో మునిగి తేలారు. ఆ మేరకు భారీగా ఖర్చు చేశారు. నిజానికి ఎన్నికల నిబంధనల ప్రకారం చూస్తే.. సర్పంచ్, వార్డు మెంబర్ల విషయానికొస్తే ఐదు వేలకు పైగా జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ బరిలో ఉండే అభ్యర్థి 2.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 50వేలు.. అలాగే ఐదు వేల లోపు జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ అభ్యర్థి 1.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 30వేలలోపు ఖర్చు చేయాలి. అయితే ఆచరణలో జరిగే ఖర్చులకు ఎన్నికల సంఘం పెట్టిన నిబంధనలకు ఎప్పుడూ పొంతన ఉండదన్న విషయం తెలిసిందే. అయితే సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గుచూపుతారు. కానీ, గతంలోనే షెడ్యూల్ జారీచేయగా, అప్పుడు చాలా మంది అభ్యర్థులు భారీగా ఖర్చు పెట్టారు. తీరా ఆ షెడ్యూల్ రద్దుకావడంతో తీవ్ర నిరాశ చెందారు. ఇక ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇది లా ఉంటే పల్లెల్లో పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ రహిత ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. గతంలో ఓ మారు నోటిఫికేషన్ విడుదల, రద్దు కావడంతో అప్పటికే సిద్దంగా ఉన్న అభ్యర్థులు మళ్లీ పోటీకి రంగం సిద్దం చేసుకున్నారు. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు తరవాత నిర్వహించాలని నిర్ణయించడంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు మాత్రమే ఎన్నికలు జరుగబోతున్నాయి. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరుగబోతున్నాయి. మూడు వారాల సమయంలోనే మొత్తం ప్రక్రియ ముగియనుండంతో గ్రామాలు కేంద్రంగా రాజకీయ పార్టీలు బలాబలాలకు రంగం సిద్ధం అయ్యింది. 27తో తొలి దశ ఎన్నికల ప్రక్రియ మొదలై డిసెంబర్ 17తో మూడో దశ పంచాయతీ ఎన్నికలు ముగుస్తాయి. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. అదికూడా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే పోలింగ్ జరగ నుండడంతో గ్రామాల్లో ఓట్ల వేటలో అభ్యర్థులు పడ్డారు. డిసెంబర్ 11న తొలిదశ, డిసెంబర్ 14న రెండో దశ, డిసెంబర్ 17న మూడో దశ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో నామినేషన్ల పర్వం కూడా వెంటనే మొదలయ్యింది. సర్పంచ్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఇక మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల సంఘం నుంచి ఎన్నికల ప్రకటన ఉంటుందని తెలిసి హడావిడిగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిందని విపక్ష బిఆర్‌ఎస్ విమర్శలు చేస్తోంది. మరోవైపు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు కూడా పంపిణీ చేశారు. కొన్ని చోట్ల రుణాల పంపిణీ సంపూర్ణంగా అందివ్వలేదు. మొత్తానికి చీరల పంపిణీని ప్రభుత్వం పకడ్బందీగా చేపట్టినప్పటికీ క్షేత్ర స్థాయిలో మహిళా లోకం నుంచి స్పందన ఎలా ఉంటుందన్నది చూడాలి. సర్పంచ్ ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుండటంపై బిఆర్‌ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.




పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి నుంచి ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు. తొలి విడతలో ఎన్నికలు జరిగే గ్రామాల్లో అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. రెండో విడతలో పోటీ చేసే వారికి షెడ్యూల్ జారీ నుంచి మొదలు పెడితే అదనంగా నాలుగైదు రోజులు కలిసి వస్తోంది. తుది విడతలో పోటీ చేసే వారికి దాదాపుగా మూడు వారాల సమయం దక్కుతోంది. ప్రచారానికి అధిక సమయం దక్కడం ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా తుది విడత అభ్యర్థుల్లో ఉంది. మొత్తంగా గ్రామాల్లో హడావిడి కొనసాగుతోంది. ఓటర్లకు మాత్రం ఇది ముమ్మాటికీ పండగే.

# కుటుంబం యూనిట్‌గా స్మార్ట్ కార్డు

## అన్ని వివరాలతో అమలకు సన్నద్ధం

## జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డు జారీ

## ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలు

## అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు

**అమరావతి,**

రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించా లన్నదే ప్రభుత్వ లక్ష్యం. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించాలని, వచ్చే ఏడాది జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలి. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలన్నారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలి. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికం గా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలి. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలి. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలి. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దు. పౌరులకు చెందిన అన్ని వివరాలూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేలా చూడాలి. ఈ ఒక్క కార్డు ద్వారానే అన్ని వివరాలూ తెలిసేలా రూపొందించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్‌తో కుటుంబం, వ్యక్తుల వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు, పౌరసేవల పర్యవేక్షణకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ ఒక్కటే ఉంటుందని తెలిపారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగిం చాలని చంద్రబాబు సూచించారు. కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం అమలు చేయాలని సీఎం పేర్కొన్నారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ఆదేశించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. ఆధార్ సహా అన్ని వివరాలు ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా రూపొందించాలని చెప్పారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి జూన్‌లోగా కార్డులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

# మార్కులు తక్కువ వచ్చాయన్న బాధ తప్ప

## జీవితంలో పోరాడి

## ముందుకు సాగాలి: లోకేశ్

**విజయవాడ**

మార్కులు తక్కువ వచ్చాయని ఆత్మహత్యలు సరికాదుని మంత్రి లోకేశ్ హితవు పలికారు. జీవితంలో ఇదో భాగం మాత్రమేనని, ఓటమిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. జీవితంలో అవమానాలు సహజం. లక్ష్యంతో పని చేస్తే విజయం సాధించగలమని అన్నారు. మార్కులతోనే జీవితం అయిపోదని విద్యార్థులు గుర్తించాలన్నారు. టీచర్ల సమస్యలను చాలా వరకు పరిష్కరించాం. విద్యా విధానంలో మార్పులు తీసుకొస్తున్నాం అని లోకేశ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసమే ప్రవచనకర్త, ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు రూపొందించిన పుస్తకాలు అందిస్తున్నామని మంత్రి లోకేశ్ అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'విలువల విద్య' సదస్సులో చాగంటితో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. పిల్లల్ని సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని స్పష్టం చేశారు. పిల్లల్లో మార్పు ఇంటి నుంచే మొదలవ్వాలి. మహిళలను గౌరవించినప్పుడే సమాజం బాగుంటుంది. సినిమాల్లోనే కాకుండా వెబ్‌సిరీస్‌ల్లోనూ మహిళలను అగౌరవంగా చూపించకూడదు.

# నెల్లూరు మేయర్ స్రవంతిపై అవిశ్వాసం

**నెల్లూరు,**

నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతిపై కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. ఈ మేరకు జేసీ వెంకటేశ్వర్లుకు 40 మంది కార్పొరేటర్లు నోటీసు అందజేశారు. మేయర్ దంపతులు అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. వారి అవినీతితో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని చెబుతున్నారు. మేయర్ దంపతుల చేతివాటంతో దస్త్రాలు కదలడం లేదని వాపోతున్నారు. ఈమేరకు మంత్రి నారాయణకు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో సోమవారం మేయర్‌పై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. నాలుగేళ్ల క్రితం జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో నగరంలోని 54 డివిజన్లను వైకాపా కైవసం చేసుకుంది. సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాకు జిల్లాలో చావు దెబ్బ తగలడంతో మేయర్ తటస్థంగా ఉంటున్నారు. నగరాభివృద్ధిపై ఆమె దృష్టి పెట్టలేదన్న విమర్శలున్నాయి.

# ధర్మేంద్ర మృతికి పవన్ సంతాపం

**అమరావతి**

నటుడు ధర్మేంద్ర మృతిపై ఇండస్ట్రీ మొత్తం సంతాపం తెలియజేస్తుంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధర్మేంద్ర మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ పోస్టులు పెట్టారు. తాజాగా పవన్ కళ్యాణ్.. ధర్మేంద్ర మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ పోస్ట్ పెట్టారు. 'ప్రముఖ నటులు శ్రీ ధర్మేంద్ర కన్నుమూశారని తెలిసి చింతించాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. హిందీ చిత్ర పరిశ్రమలో తొలి తరం యాక్షన్ హీరోగా సినీ ప్రియులను ఆకట్టుకున్నారు. అందుకే ఆయన్ని యాక్షన్ కింగ్, హీమ్యాన్ అని అభిమానంగా పిలుచుకునేవారు. షోలే, చుప్కే చుప్కే, ధర్మ్ వీర్, సీతా ఔర్ గీత, యాదోం కి బారాత్ లాంటి చిత్రాలతో నటనలో తనదైన శైలి చూపించారు. 2004 నుంచి అయిదేళ్లపాటు పార్లమెంట్ సభ్యుడిగా ప్రజా జీవితంలో ఉన్నారు. ధర్మేంద్ర గారి కుమారులు శ్రీ సన్నీ డియోల్, శ్రీ బాబి డియోల్, సతీమణి శ్రీమతి హేమమాలినికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది.

# మా అమ్మ క్షేమంగానే ఉన్నారు

## ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నాం: సిఎం రమేశం

**హైదరాబాద్,**

తన తల్లి చింతకుంట రత్నమ్మ ఆరోగ్య పరిస్థితిపై దుష్ప్రచారం జరుగుతోందని.. ఈ వార్తలను ఎవరూ నమ్మవద్దని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. హైటెక్ సిటీ యశోద ఆస్పత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ఎంపీ రమేశ్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. కొన్ని వార్త పత్రికల్లో, వాట్సాప్ గ్రూపుల్లో తన తల్లి స్వర్గస్తులు అయ్యారని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వార్తలు పూర్తిగా అవాస్తవం, నిరాధారమని వాపోయారు. దయచేసి ఎవరూ అలాంటి తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని, ప్రచారం చేయవద్దని విన్నవించారు. తన తల్లి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ, ఆమెకు నిరంతరం వైద్యులు చికిత్స అందిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ కుటుంబం తరపున అందరూ చేస్తున్న ప్రార్థనలకు హృదయపూర్వక ధన్యవాదాలు అని అనకాపల్లి ఎంపీ రమేష్ పేర్కొన్నారు.

# ఏలూరు జిల్లాలో డిప్యూటి సిఎం పవన్ పర్యటన

## నరసింహాస్వామి ఆలయం సందర్శన

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఏలూరు,**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏలూరు జిల్లాలోని కొయ్యలగూడెం, ద్వారకాతిరుమల మండలాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. ప్రత్యేక విమానంలో రాజమండ్రి చేరుకున్న ఆయన అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కొయ్యలగూడెం మండలం రాజవరం చేరుకున్నారు. పొంగుటూరు లక్కవరం మధ్య నిర్మిస్తున్న రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు డిప్యూటీ సీఎంకు వినతి పత్రాలు అందించారు. అనంతరం ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురానికి చేరుకొని సుందరగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు అధికారులు, ఆలయ సిబ్బంది పూర్ణ కుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారికి పవన్ కల్యాణ్ పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఐఎస్ జగన్నాథపురం గ్రామం నుంచి సుందరగిరి కొండపైకి వెళ్లే రహదారితో పాటు, ఆలయ ప్రదక్షిణ మండప పనులకు పవన్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నూతనంగా చేపట్టిన మ్యాజిక్ డ్రైన్ పనులను డిప్యూటీ సీఎం పరిశీలించారు. ఇక, పవన్ పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. అయినా పవన్ కల్యాణ్‌ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజల పెద్ద ఎత్తున ప్రాంతానికి తరలి వచ్చారు. గత ఏడాది డిసెంబర్‌లో ఐఎస్ జగన్నాథపురం లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరో మారు స్వామి వారి దర్శనానికి రావడం, ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేపట్టడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ పర్యటనకు జిల్లా ఇంఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

# మాదాపూర్‌లో గంజాయి, మాదకద్రవ్యాల పట్టివేత

## దాడులు చేసి స్వాధీనం చేసుకున్న ఎస్‌వోటి పోలీసులు

**హైదరాబాద్,**

మాదాపూర్ జోన్ పరిధిలో ఎస్‌ఓటీ పోలీసులు భారీ ఎత్తున డ్రగ్స్‌ను పట్టివేశారు. సోమవారం మొదట మాదాపూర్ లో 41కిలోల గంజాయి, 15గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్, 1.170గ్రాముల అల్ప్రజోలంనుమాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు పట్టుకున్నారు. మూడు చోట్ల డ్రగ్స్ రాకెట్ ను బస్ట్ చేశారు పోలీసులు. ఈ సందర్భంగా మొదటి కేసుకు సంబంధించి డ్రగ్స్ పట్టివేతకు సంబంధించిన వివరాలను వెల్లడించిన మాదాపూర్ జోన్ డీసీపీ రీతిరాజ్.. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పది లక్షల రూపాయల విలువ చేసే 1.170 గ్రాముల అల్ప్రజోలం పట్టుకున్నట్లు చెప్పారు. ఈ కేసులో గౌండ్ల బాల మురళి కృష్ణ(38) అనే వ్యక్తి చుట్టు పక్కల దుకాణాల్లో సప్లై చేస్తున్నట్లు గుర్తించి అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ పట్టుకున్నట్లు తెలిపారు. న్యూ ఇయర్ వేడుకల కోసం బెంగుళూరు నుండి తెచ్చినట్లు గుర్తించారు. హరీష్, సాయి కృష్ణ, సాయి మణికంఠ అనే ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వారి నుంచి ఒక లక్ష 50 వేల విలువ చేసే 15 గ్రాముల ఎండిఎంఏ స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ తెలిపారు. మూడో కేసులో కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 41కిలోల గంజాయి పట్టుకున్నట్లు తెలిపారు డీసీపీ రీతిరాజ్. వెస్ట్ బెంగాల్ నుంచి తెచ్చిన గంజాయిని.. హైదరాబాద్ లో బీహార్ కూలీలకు అమ్ముతున్నారని తెలిపారు. వెస్ట్ బెంగాల్ నుండి సికింద్రాబాద్ వరకు ట్రైన్ లో తెచ్చి అమ్ముతున్నారని చెప్పారు. ఈ కేసులో మిథున్ బర్మాన్, సదెన్ రాయ్, రీజల్ ÷క్ లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారినుంచి 21లక్షల రూపాయల విలువ చేసే 41.9కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# డబుల్ ఇళ్ల పేరుతో వసూళ్లు

## మధ్యవర్తిపై ప్రజల ఆరోపణలు

**సంగారెడ్డి,**

సంగారెడ్డి జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని పేదలను నమ్మించి ఓ వ్యక్తి మోసం చేశాడు. అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డిపేటకు చెందిన బీహెచ్‌ఈఎల్ ఉద్యోగి ప్రసన్న కుమార్ పై బాధితులు ఆరోపణలు చేస్తున్నారు. జోష్ బ్రదర్ అనే మధ్యవర్తి ద్వారా పరిచయమైన ప్రసన్న కుమార్.. ఒక్కొక్కరి దగ్గర నుంచి రూ. 3 లక్షల నుంచి నాలుగైదు లక్షలు వసూలు చేశాడని పేర్కొంటున్నారు. మొత్తం 69 మంది దగ్గర నుంచి రూ. రెండు కోట్ల 50 లక్షల రూపాయల వరకు మోసం చేశాడని ఆరోపణలు చేస్తున్నారు. అయితే, జోష్ అనే వ్యక్తి ద్వారా డబ్బులను ప్రసన్న కుమార్ దండుకున్నాడు.. 2021 నుంచి నేడు, రేపు ఇప్పిస్తామంటూ ప్రసన్న కుమార్ మాయమాటలు చెప్తున్నాడని బాధితులు పేర్కొంటున్నారు. అయితే, కిష్టారెడ్డిపేటలోని ప్రసన్న కుమార్ ఇంటికి వెళ్తే వాచ్ మెన్, కుక్కలతో దాడి చేయించాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ లో బీహచ్‌ఈఎల్ ఉద్యోగి ప్రసన్నకుమార్ పై ఫిర్యాదు చేశారు. జోష్ ను నిలదీయగా ప్రసన్న కుమార్ కే మొత్తం డబ్బులు ఇచ్చానని చెప్తున్నాడు. దీంతో తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. మాకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వకపోయినా సరే, మా డబ్బులు మాకు ఇప్పించాలని వేడుకుంటున్నారు.

# రామాలయంపై పతాకాన్ని ఆవిష్కరించనున్న మోడీ

**అయోధ్య,**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం అయోధ్యలో పర్యటించనున్నారు. ఇక్కడి రామ జన్మభూమి మందిర్‌ను దర్శించనున్నారు. రామాలయ నిర్మాణం పూర్తయినందుకు సంకేతంగా శ్రీరామజన్మ భూమి మందిర శిఖరంపై పతాకాన్ని ఆయన ఆవిష్కరిస్తారు. ఈ ఘట్టం దేశ సామాజిక-సాంస్కృతిక-ఆధ్యాత్మిక ప్రయాణంలో మరో మైలురాయిగా పేర్కొంటున్నారు. ఇదేరోజు మార్గశిర మాసంలోని శుక్లపక్షంలో వచ్చే పంచమి కావడం, ఇదే అభిజిత్ ముహూర్తంలో సీతారాముల వివాహ పంచమి కూడా కావడం విశేషం. సిక్కుల తొమ్మదవ గురువు గురుతేజ్ బహదూర్ ఆత్మబలిదాన దినోత్సం కూడా ఇదే రోజు వస్తోంది. 17వ శతాబ్దంలో అయోధ్యలో గురుతేజ్ బహదూర్ 48 గంటల సేపు ధాన్యం చేశారు. ప్రధానమంత్రి మంగళవారం ఉదయం 10 గంటలకు వశిష్ట, విశ్వామిత్ర, అగస్త్య, వాల్మీకి, దేవి అహల్య, నిషదరాజు గుహుడు, శబరి మాత మందిరాలతో కూడిన సప్తమందిర్‌ను దర్శిస్తారు. 11 గంటలకు శేషావతార్ మందిర్, మాతా అన్నపూర్ణ మందిరాలను దర్శించుకుంటారు. రామ దర్బార్ గర్భగృహం, రామలీలా గర్భగృహంలో పూజల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో శ్రీ రామజన్మ భూమి మందిర్ శిఖరంపై కాషాయం రంగు పతాకాన్ని ప్రధాని ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా రామరాజ్యం ఆదర్శాలు, జాతీయ సమైక్యత, భారతదేశ సమున్నత వారసత్వంపై ప్రధాని ప్రసంగిస్తారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# పాకిస్తాన్ సంచలన విజయం

రైజింగ్ స్టార్ ఆసియా కప్ 2025లో భాగంగా పాకిస్తాన్ షాహీన్స్, యూఏఈ జట్ల మధ్య జరిగిన 9వ మ్యాచ్‌లో పాకిస్తాన్ సంచలన విజయం నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ బౌలర్లు చూపించిన ఆధిపత్యం మామూలుగా లేదు. యూఏఈ జట్టును తక్కువ స్కోరుకే కట్టడి చేయడంతో పాటు, పాకిస్తాన్ బ్యాటర్లు కేవలం 32 బంతుల్లోనే లక్ష్యాన్ని ఛేదించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ జట్టు బ్యాటింగ్ ఎంచుకోవడం పూర్తిగా తప్పుగా నిరూపించబడింది. పాకిస్తాన్ బౌలర్లు తొలి ఓవర్ నుంచే వికెట్లు తీయడం మొదలుపెట్టారు. యూఏఈ బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలవలేకపోయారు. దీంతో యూఏఈ జట్టు కేవలం 18 ఓవర్లలోనే 59 పరుగులు చేసి ఆలౌట్ అయింది. యూఏఈ తరపున సయ్యద్ హైదర్ 19 బంతుల్లో 20 పరుగులు చేయగా, మహమ్మద్ ఫరాజుద్దీన్ 12 పరుగులు మాత్రమే చేయగలిగాడు. మిగిలిన బ్యాటర్లు ఎవరూ రెండంకెల స్కోరు కూడా దాటలేకపోయారు. పాకిస్తాన్ బౌలర్లలో సూఫియాన్ ముకీమ్ అద్భుతంగా రాణించాడు. సూఫియాన్ ముకీమ్ 4 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 12 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. అహ్మద్ డానియాల్ 3 ఓవర్లలో 7 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీశాడు. మాజ్ సదాకత్ కూడా 2 వికెట్లు తీశాడు. వీరే కాకుండా, షాహిద్ అజీజ్, అరఫాత్ మిన్హాస్, ముహమ్మద్ షాజాద్ తలో ఒక వికెట్ తీసుకున్నారు. పాకిస్తాన్ జట్టుకు 60 పరుగుల సులువు లక్ష్యం లభించింది. ఈ లక్ష్యాన్ని పాకిస్తాన్ కేవలం 5.2 ఓవర్లలోనే, ఒక వికెట్ కోల్పోయి ఛేదించి వేసింది. అంటే, లక్ష్యాన్ని చేరుకోవడానికి వారికి కేవలం 32 బంతులు మాత్రమే అవసరమయ్యాయి. పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్ మాజ్ సదాకత్ 15 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 37 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి నాటౌట్‌గా నిలిచాడు. మరో బ్యాటర్ గాజీ ఘోరీ 12 బంతుల్లో 16 పరుగులు చేసి అజేయంగా వెనుదిరిగాడు. ఈ అద్భుతమైన విజయంతో పాకిస్తాన్ షాహీన్స్ గ్రూప్ బిలో తమ ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. అంతకుముందు భారత్ మరియు ఒమన్ జట్లను కూడా పాకిస్తాన్ ఓడించింది.

# రెండో టెస్ట్ కోసం ప్యాడ్‌ను తీసేసి ప్రాక్టీస్!

సౌతాఫ్రికాతో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా 30 పరుగుల తేడాతో ఓడిపోయిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత బ్యాట్స్‌మెన్‌లు సౌతాఫ్రికా స్పిన్నర్ల బౌలింగ్‌లో పరుగులు తీయడానికి చాలా కష్టపడ్డారు. ఈ సమస్యను అధిగమించేందుకు భారత జట్టు ఇప్పుడు వినూత్నంగా, చాలా సాహసోపేతమైన ప్రాక్టీస్ విధానాన్ని మొదలుపెట్టింది. ఈ స్పెషల్ ట్రైనింగులో ఆటగాళ్లకు గాయాలయ్యే ప్రమాదం ఉన్నా, దాన్ని లెక్కచేయకుండా బ్యాటర్లు ముమ్మరంగా సాధన చేస్తున్నారు. గువహతిలో నవంబర్ 22 నుంచి జరగబోయే రెండో టెస్టుకు ముందు టీమ్ ఇండియా అనుసరిస్తున్న ఈ గంభీరమైన ప్లాన్ వివరాలు చూద్దాం. కోల్‌కతాలో జరిగిన మొదటి టెస్టులో వైఫల్యం తర్వాత, భారత బ్యాటర్లు ప్రత్యేకంగా స్పిన్నర్లను ఎదుర్కోవడానికి ఒక వినూత్న వ్యూహాన్ని అనుసరించారు. బ్యాట్స్‌మెన్‌లు ఒక ప్యాడ్‌ను తీసేసి (ముందు కాలుకు ఉండే ప్యాడ్) సుమారు మూడు గంటల పాటు స్పిన్నర్ల బౌలింగ్‌ను ఎదుర్కొని ప్రాక్టీస్ చేశారు. ముందు కాలుకు ప్యాడ్ లేకుండా బ్యాటింగ్ చేయడం అంటే, బంతి కాలికి లేదా ఇతర భాగాలకు తగిలితే గాయమయ్యే ప్రమాదం ఉంటుంది. ఇది ఒక పాత పద్ధతి. దీని ద్వారా బ్యాట్స్‌మెన్‌లు బంతిని కేవలం తమ ముందు ప్యాడ్‌తో అడ్డుకోవడానికి ప్రయత్నించకుండా, బ్యాట్‌ను మాత్రమే ఉపయోగించి ఆడటానికి అలవాటు పడతారు. భారత లెఫ్ట్ హ్యాండర్లలో బ్యాక్ ఫుట్‌పైకి వెళ్లి ఆడే ధోరణి ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాక్టీస్ వారికి స్పిన్నర్ల బౌలింగ్‌ను ముందుకు వచ్చి ఆడటానికి, ప్యాడ్‌ను కాకుండా బ్యాట్‌ను ఎక్కువగా ఉపయోగించడానికి సహాయపడుతుంది. సోమవారం జరిగిన ఐచ్ఛిక ప్రాక్టీస్ సెషన్‌కు సీనియర్ సభ్యుల్లో రవీంద్ర జడేజా సహా కేవలం ఆరుగురు ఆటగాళ్లు మాత్రమే హాజరయ్యారు. లెఫ్ట్ హ్యాండర్ సాయి సుదర్శన్ ముందు కాలుకు ప్యాడ్ లేకుండా దాదాపు మూడు గంటల పాటు సాధన చేశాడు. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ గాయం కారణంగా రెండో టెస్ట్‌కు దూరమయ్యే అవకాశం ఉండటంతో, సుదర్శన్ అతని స్థానాన్ని భర్తీ చేసే ఛాన్స్ ఉంది. మొదటి టెస్ట్‌లో స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ఆడి, ఆశించిన స్థాయిలో రాణించని ధ్రువ్ జురెల్ కూడా సుదర్శన్ లాగే ఒక ప్యాడ్ తీసి ప్రాక్టీస్ చేశాడు. గువహతి టెస్ట్‌లో కూడా టీమ్ మేనేజ్‌మెంట్ అతన్ని అదే పాత్రలో కొనసాగించే అవకాశం ఉంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, బ్యాటింగ్ కోచ్ సీతాంశు కోటక్ దగ్గరుండి సుదర్శన్ ప్రాక్టీస్‌ను పర్యవేక్షించారు. బ్రేక్ సమయంలో గంభీర్ వారిద్దరితో ఎక్కువ సమయం మాట్లాడటం కనిపించింది. స్పిన్నర్లకు వ్యతిరేకంగా ధైర్యంగా ఆడినప్పటికీ, ఈ ఇద్దరు బ్యాటర్లు పేస్ బౌలర్లను ఎదుర్కోవడంలో మాత్రం కొద్దిగా ఇబ్బంది పడ్డారు. పేస్ బౌలర్ల ముందు సుదర్శన్, జురెల్ అప్పుడప్పుడు ఇబ్బంది పడ్డారు. నెట్ బౌలర్ల స్వింగ్ బంతులకు కూడా వారి బ్యాట్‌కు ఎడ్జ్ తగలడం గమనించవచ్చు. గిల్ రెండో టెస్ట్ ఆడటం దాదాపు అసాధ్యం కావడంతో, యువ ఆల్‌రౌండర్ నితీష్ రెడ్డిని సౌత్ ఆఫ్రికా ఎ తో జరుగుతున్న ఇండియా ఎ సిరీస్ నుంచి వెనక్కి పిలిపించి, కోల్‌కతాకు తీసుకువచ్చారు. అయితే, అతను ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు.

# వన్డేల సిరీస్‌కు కెప్టెన్ పై సందిగ్ధత

సౌతాఫ్రికాతో జరగబోయే కీలకమైన వైట్-బాల్ సిరీస్‌కు ముందు టీమిండియాకు కెప్టెన్సీ సమస్య ఎదురైంది. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ గాయం కారణంగా ఇప్పటికే తొలి టెస్ట్ నుంచి తప్పుకోగా, రెండో టెస్టుకు కూడా అందుబాటులో ఉండే అవకాశం లేదు. దీంతో రాబోయే మూడు వన్డేల సిరీస్‌కు కెప్టెన్‌గా ఎవర్ని సెలక్ట్ చేయాలనే దానిపై సందిగ్ధత నెలకొంది. గాయం కారణంగా గిల్ దూరమైన నేపథ్యంలో, వైస్-కెప్టెన్ కూడా అందుబాటులో లేకపోవడంతో కెప్టెన్సీ రేసులో ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు ముందున్నారు. భారత జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా దక్షిణాఫ్రికా టెస్ట్ సిరీస్‌కు దూరమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. కోల్‌కతాలో జరిగిన తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో స్వీప్ షాట్ ఆడుతున్నప్పుడు గిల్ మెడలో నొప్పి రావడంతో కేవలం మూడు బంతులు మాత్రమే ఆడి మైదానాన్ని వీడాడు. బీసీసీఐ ప్రకారం, గిల్‌కు మెడ పట్టేయడం జరిగింది. దీంతో తొలి టెస్టుకు పూర్తిగా నవంబర్ 22న గౌహతిలో ప్రారంభం కానున్న రెండో టెస్టుకు కూడా గిల్ దూరమయ్యే అవకాశం ఉంది. గిల్ ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో యువ ఆల్-రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని జట్టులోకి తీసుకున్నారు. రెండో టెస్టు ఇంకా ప్రారంభం కాకముందే, నవంబర్ 30న రాంచీలో మొదలు కానున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌పై దృష్టి మళ్లింది. సిరీస్ కోసం జట్టును త్వరలోనే ప్రకటించనున్నారు. రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వన్డే సిరీస్‌కు కూడా అందుబాటులో ఉండకపోవచ్చు. అలాగే వైస్-కెప్టెన్‌గా ఉన్న శ్రేయాస్ అయ్యర్ కూడా గాయం కారణంగా దూరంగా ఉండటంతో కెప్టెన్సీపై క్లారిటీ లేదు. దీనితో టెస్ట్ వైస్-కెప్టెన్ రిషభ్ పంత్, సీనియర్ ఆటగాడు కేఎల్ రాహుల్ కెప్టెన్సీ రేసులో ప్రధాన పోటీదారులుగా నిలిచారు. జట్టులో రాహుల్‌కు ఉన్న అనుభవం, సీనియారిటీని దృష్టిలో ఉంచుకుని అతనికి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశం ఎక్కువగా ఉంది. నిరంతరం అన్ని ఫార్మాట్లలో ఆడుతున్నందున గిల్‌కు ఈ సిరీస్‌లో విశ్రాంతినిచ్చి టీ20 సిరీస్‌కు సిద్ధం చేసే అవకాశం కూడా ఉంది. సౌతాఫ్రికాతో జరగబోయే ఈ వన్డే సిరీస్‌తో ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా తిరిగి జట్టులోకి రానున్నారు. ఈ సిరీస్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు చాలా కీలకం. ఆస్ట్రేలియా పర్యటనలో తమ ఫామ్ నిరూపించుకున్నప్పటికీ వారు స్థిరంగా రాణించాల్సిన అవసరం ఉంది. వరల్డ్ కప్ 2027 కోసం పోటీలో ఉండాలంటే, సౌతాఫ్రికాపై ఆ తర్వాత వచ్చే మ్యాచ్‌లలో వారి మంచి ప్రదర్శన చాలా ముఖ్యమైనది. మిగిలిన వన్డే మ్యాచ్‌లు డిసెంబర్ 3న రాయ్‌పూర్, డిసెంబర్ 6న విశాఖపట్నంలో జరగనున్నాయి. వన్డేల తర్వాత ఇరు జట్ల మధ్య ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్ కూడా ఉంది.

# వాషింగ్టన్ సుందర్ కెరీర్ నాశనమవుతోంది

## మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ఆగ్రహం

టీమిండియా స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను మూడో స్థానంలో ఆడించడంపై మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇది వాషింగ్టన్ సుందర్ కెరీర్‌కే ప్రమాదమని హెచ్చరించాడు. సౌతాఫ్రికాతో కోల్‌కతా వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై భారత బ్యాటర్లు తేలిపోయారు. టీమిండియా స్పిన్ వికెట్‌ను తయారు చేయించుకొని నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే నాలుగో స్పిన్నర్‌గా జట్టులోకి తీసుకున్న వాషింగ్టన్ సుందర్‌ను బ్యాటర్‌గా వాడుకుంది. ఫస్ట్ డౌన్‌లో బ్యాటింగ్‌కు పంపించింది.


# గువాహటి టెస్టుపై సౌతాఫ్రికా పట్టు

### ఘోర పరాజయం దిశగా టీమిండియా
### పెవిలియన్‌కు క్యూ కట్టిన భారత బ్యాటర్లు
### 201 పరుగులకే ఆలౌటైన భారత్
### మార్కో యాన్సెన్ 6 వికెట్లతో విజృంభణ
### సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్?లో 26/0

గువాహటి వేదికగా భారత్?తో జరుగుతున్న టెస్టులో సౌతాఫ్రికా పట్టుబిగించింది. ఆల్?రౌండ్? షోతో భారీ ఆధిక్యం దిశగా సాగిపోతుంది. మూడో రోజు ఆట ముగిసేసరికి సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్?లో ఆ జట్టు 26/0 స్కోరుతో నిలిచింది. క్రీజులో రికెల్‌టన్ (13), మార్‌క్రమ్ (12) ఉన్నారు. దీంతో ప్రస్తుతం సౌతాఫ్రికా 314 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. బుమ్రా వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో మార్‌క్రమ్‌కు లైఫ్ వచ్చింది. అతడు ఇచ్చిన కాస్త కష్టతరమైన క్యాచ్‌ను, సెకండ్ స్లిప్‌లో ఉన్న కేఎల్ రాహుల్ అందుకోవడానికి బాగానే ప్రయత్నించినా విఫలమయ్యాడు. అంతకుముందు 9- 0 స్కోర్?తో మూడో రోజు ఆట ప్రారంభించిన టీమ్‌ఇండియా 201 పరుగులకే కుప్పకూలింది. సౌతాఫ్రికా పేసర్ మార్కో యాన్సెన్ 6 వికెట్లతో విజృంభించాడు. భారత్ టాప్ ఏడుగురు బ్యాటర్లలో ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (58 పరుగులుబీ 97 బంతుల్లో 7%ఇ4, 1ఇ%6) ఒక్కడే రాణించాడు. మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. భారత్ తొలి ఇన్నింగ్స్?లో ఒక దశలో 95/1తో మెరుగైన స్థితిలోనే కనిపించింది. కానీ ఆ తర్వాతే ఆట పూర్తిగా మారిపోయింది. టీమ్‌ఇండియా టపటపా వికెట్లు చేజార్చుకొని 122-7తో పీకల్లోతు కష్టాల్లో పడింది. కేఎల్ రాహుల్ (22 పరుగులు), సాయి సుదర్శన్ (15 పరుగులు) విఫలమయ్యారు. ధ్రువ్ జురెల్ డకౌట్ కాహా (0), రిషభ్ పంత్ (7 పరుగులు), రవీంద్ర జడేజా (6 పరుగులు), నితీశ్ కుమార్ రెడ్డి (10 పరుగులు) ఘోరంగా విఫలమయ్యారు. చివర్లో వాషింగ్టన్ సుందర్ (48 పరుగులుబీ 92 బంతుల్లో 2%ఇ4, 1ఇ%6), కుల్దీప్ యాదవ్ (19 పరుగులుబీ 134 బంతుల్లో) పోరాడారు. ఈ జోడీ ఎనిమిదో వికెట్‌కు 72 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. దీంతో భారత్ స్కోర్ 200ం దాటగలిగింది. సౌతాఫ్రికా బౌలర్లలో




మార్కో యాన్సెన్ 6 వికెట్లతో భారత్‌ను దెబ్బకొట్టగా, సైమన్ హర్మర్ 3, కేశవ్ మహరాజ్ ఒక వికెట్ తీశారు. తొలి ఇన్నింగ్స్?లో సౌతాఫ్రితా తొలుత 489 పరుగుల భారీ స్కోర్ చేయగా, భారత్ 201 పరుగులకే ఆలౌటైంది. రూల్స్ ప్రకారం భారత్ ఫాలో ఆన్ తప్పించుకోవాలంటే 290 పరుగులు చేయాల్సి ఉంది. కానీ, 201 పరుగులకే కుప్పకూలింది. దీంతో భారత్ ఫాలో ఆన్ ఆడాల్సి ఉంది. కానీ, 288 పరుగులు వెనుకంలో ఉన్న భారత్‌ను ఫాలోఆన్ ఆడించడానికి అవకాశం ఉన్నా సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ ఆడటానికే మొగ్గుచూపింది. బ్యాటింగ్‌లో ఔటాఫ్ సిలబస్‌లా దూసుకొచ్చి దుమ్మురేపిన మార్కో జాన్సెన్.. బౌలింగ్‌లోనూ నాలుగు వికెట్లతో భారత్




పతనాన్ని శాసించాడు. అతనికి తోడు సిమన్ హర్మర్ రెండు వికెట్లతో చెలరేగాడు. దాంతో టీమిండియాకు కోలుకోలేని దెబ్బపడింది. ఇన్నింగ్స్ తేడాతో ఘోరపరాజయాన్ని మూటగట్టుకునే దిశగా భారత్ సాగుతోంది. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతం చేసి రెండు రోజుల పాటు బ్యాటింగ్ చేస్తే తప్పా ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి నుంచి గట్టెక్కే అవకాశాలు లేవు. ఈ మ్యాచ్‌లో ఓడినా.. డ్రా చేసుకున్నా సిరీస్ 1-0తో సౌతాఫ్రికా కైవసం అవుతుంది. తొలి మ్యాచ్‌లో భారత్ 30 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. అదే జరిగితే గౌతమ్ గంభీర్ కోచింగ్ కెరీర్‌లోనే ఈ పరాజయం ఓ మాయని మచ్చగా మిగిలిపోతుంది. ఇప్పటికే న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై 0-3తో క్లీన్ స్వీప్ అయిన భారత్.. మరో ఘోర పరాజయాన్ని ఖాతాలో వేసుకుంటుంది. ఈ ఓటమితో డబ్ల్యూటీసీ ఫైనల్ చేరే అవకాశాలు కూడా సన్నగిల్లుతాయి.




# ఐపీఎల్‌కు ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ గుడ్‌బై!!

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్రతి సీజన్ ప్రారంభమయ్యే ప్రతిసారి.. ఎంఎస్ ధోనీకి ఇదే చివరి సీజన్ అంటూ అనేకసార్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కరోనా సంక్షోభం నుంచి అంటే 2020 నుంచి ధోనీ ఐపీఎల్‌కు కూడా రిటైర్మెంట్ ఇచ్చాడు అంటూ తెగ ట్రెండ్ చేస్తున్నారు. అయితే ఆయన గత ఐదేళ్లుగా ఐపీఎల్ ఆడుతూనే వచ్చాడు. కానీ, 2026 ఐపీఎల్ సీజన్ మాత్రం తలా ధోనికి చివరిదని అంటున్నారు. అయితే ఇది పుకారు మాత్రం కాదు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు చెందిన ఓ వ్యక్తి ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే అతని పేరు మాత్రం బయటకు రానివ్వడం లేదు. ఇదే క్రమంలో ధోనిని ఈ సీజన్ ను రిటైన్ చేసుకున్నా.. కొత్తగా సంజూ శాంసన్‌ను రాజస్థాన్ జట్టు నుంచి సీఎస్కే తెచ్చుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సంజూ కొత్త కెప్టెన్ అవుతాడనే వార్తలు వస్తున్న వేళ.. ధోనికి ఇదే చివరి సీజన్ అంటూ తెగ న్యూస్ వైరల్ అవుతుంది. ధోనితో పాటు మరికొందరు క్రికెటర్లకు ఇదే చివరి సీజన్ అంటూ చెబుతున్నారు. ఈ సీజన్ తర్వాత ఎంఎస్ ధోనీ రిటైర్మెంట్ తప్పనిసరి అంటూ వాదన వినిపిస్తుంది. ధోని 2026 ఐపీఎల్‌లో ఆడతాడని సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్






ధృవీకరించారు. అయితే ఇదే తన చివరి ఐపీఎల్ సీజన్ అంటూ బలమైన సంకేతాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ధోని మోకాలి నొప్పి సమస్యతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో రాజస్థాన్ రాయల్స్ నుంచి సంజూ సామ్సన్ సీఎస్కే కి మారడం చాలా కీలకంగా పరిగణిస్తున్నారు. వికెట్ కీపర్ స్థానంతో పాటు కెప్టెన్సీ నిర్వహించుకునేందుకు సంజూ పనికొస్తాడని సీఎస్కే మేనేజ్‌మెంట్ భావించినట్లు తెలుస్తోంది. ఈ విధంగా ధోనికి ప్రత్యామ్నాయంగా సంజూ శాంసన్ మారబోతున్నాడని బలమైన సంకేతం సీఎస్కే యాజమాన్యం నుంచి వినిపిస్తుంది. ధోని కాకుండా, మరో ఇద్దరు సీనియర్ భారత ఆటగాళ్లకు ఇది చివరి ఐపీఎల్ సిరీస్ అయ్యే అవకాశం ఉంది. గుజరాత్ టైటాన్స్ జట్టులో అట్టిపెట్టుకున్న ఫాస్ట్ బౌలర్ ఇషాంత్ శర్మ గత కొన్నేళ్లుగా మంచి ఫామ్‌లో లేడు. 2025 సీజన్‌లో అతను 7 మ్యాచ్‌లు ఆడి 4 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. దీంతో పాటు అతని ఎకానమీ రేటు 11.80గా ఉంది. ఫిట్‌నెస్, వయస్సు కారణంగా ఇషాంత్ శర్మ 2026 సీజన్ తర్వాత రిటైర్ అయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. గతేడాది ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు నాయకత్వం వహించిన రహానే.. బ్యాటింగ్‌తో కొంతవరకు బాగా రాణించినప్పటికీ (12 మ్యాచ్‌ల్లో 390 పరుగులు) జట్టును విజయపథంలో నడిపించడంలో విఫలమయ్యాడు. దీంతో గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఎనిమిదో స్థానంలో నిలిచింది. అయినా కొందరి సన్నిహితుల సమాచారం ద్వారా రహానే కూడా వచ్చే సీజన్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు. ఇప్పటికే అంతర్జాతీయ టీ20లకు గుడ్‌బై చెప్పిన రోహిత్ శర్మ ఇప్పుడు ఐపీఎల్‌కు వీడ్కోలు చెప్పనున్నారని సమాచారం. ఈ టోర్నీకి రిటైర్మెంట్ చెప్పి.. పూర్తిగా వన్డేలపై దృష్టి పెట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధంగా రాబోయే వన్డే ప్రపంచకప్ టార్గెట్ పెట్టుకున్నట్లు అంటున్నారు.



# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

-నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి

-సిడబ్ల్యూసి, ఐసిడిఎస్ ఆధ్వర్యం లో ఆశ్రిత ప్రోగ్రాం



అక్షరకలం - నల్గొండ

జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం గురువారం నల్గొండ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సిడబ్ల్యూసి, ఐసి డిఎస్, ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమ%శీ% లో నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాల్య వివాహాల నిర్మూలనకై కృషి చేయాలన్నారు. బాలల హక్కుల ను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నద చెప్పారు. బాల్యవివాహాల నిరోధం కోసం ఏర్పాటుచేసిన100 రోజుల ప్రణాళికలో భాగంగా, బాల్య వివాహాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని18 సంవత్సరాల లోపు అమ్మాయిలకి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు.బాల్యంలో వివాహాలు చేసుకోవడం ద్వారా కలిగే నష్టాల పైన అవగాహన కల్పించారు. అదేవిధంగా పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా, పరిసరాలలో ఎవరైనా బాల్యవివాహాలు చేస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.అనంతరం బాలల హక్కులను కాపాడడం,బాల్య వివాహాలను అరికట్టడం పై విద్యార్థులు తో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, సిడబ్ల్యూసి చైర్మన్ కృష్ణయ్య, ఐసిడిఎస్ ఇంచార్జ్ గణేష్, ఆశ్రిత ఎన్జీవో సభ్యులు బండారి రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# చరిత్రలో గుర్తించుకోదగిన రోజు దిక్షా దివాస్

-టీడీపీ, బీజేపీ ఏ రూపంలో ఉన్నా తెలంగాణను ఏలుతున్నది సమైఖ్య రాష్ట్ర ఏజెంట్లే

-తర్వాత తరానికి కెసిఆర్ చరిత్ర ను తెలియజేప్పలసిన బాధ్యత ఉంది

మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న నినాదంతో కెసిఆర్ బయలుదేరిన రోజు చరిత్రలో గుర్తించుకోదగిన పవిత్ర దినం దిక్షా దివాస్ అని మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. గురువారం నల్గొండ పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్షా దివాస్, లోకల్ బాడీ ఎన్నికల సన్నాహక సమావేశాని కి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కెసిఆర్ ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ సాధించేందుకు బయలుదేరిన రోజు నవంబర్ 29 అని సమైక్య ఆంధ్రవాళ్ళు తెలంగాణను అడ్డుకుంటామని చెప్పిన వాళ్ళకు చెంపపెట్టులా నిలిచి రాష్ట్రం సాధించారని అన్నారు. అందుకే మనం వెలుగెత్తి చాటాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్, తెలంగాణ వాళ్ళ దృష్టి తగిలి అక్కడి కోనసీమ చెట్లు ఎండి పోయాయి అంటున్నారని మీరు చెడిపోవాలని ఎప్పుడు మేము కోరుకోలేదన్నారు. మీరు మంచిగా లేక మీ మనసులు బాగా లేక మీరు అలా చెడుని కోరుకుంటున్నారని ఇలాంటి చెత్త మాటలు ఎందుకు వస్తాయని అన్నారు. ఇప్పటికి కెసిఆర్ అంటే కంఠగింపే అవే కుట్రలు. టీడీపీ, బీజేపీ ఏ రూపంలో ఉన్నా తెలంగాణ లో ఇవ్వాళ సమైక్య రాష్ట్ర ఏజెంట్ లే ఎలుతున్నారని పేర్కొన్నారు. ఇవ్వాళ తెలంగాణ జలాలు దోచుకునే కుట్రలు కొనసాగుతున్నాయని అసలైన చరిత్ర, నిజమైన చరిత్ర గల కెసిఆర్ గూర్చి చెప్పుకోవడం పై దృష్టి పెట్టాలన్నారు. మళ్ళా కెసిఆర్ తెలంగాణ వస్తరు అని ప్రతీ ఒక్కరు చెప్తున్నారని తర్వాత తరానికి కూడా కెసిఆర్ చరిత్ర ను తెలియజేప్పలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రావు, భగత్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ అభ్యర్థులకు టిఆర్పి పూర్తి స్థాయి మద్దతు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్



అక్షరకలం నల్గొండ

సర్పంచ్ గా పోటీ చేసే బీసీ అభ్యర్థులకు టిఆర్పి పూర్తి స్థాయి మద్దతు అందిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. గురువారం నల్లగొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లపై 50శాతం సీలింగ్ రాజ్యాంగంలో ఎక్కడా లేదని, అది కేవలం సుప్రీంకోర్టు తీర్పు మాత్రమే అన్నారు. బీసీలకు అన్యాయం జరుగుతోందని కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ఇచ్చి, స్థానిక సంస్థల్లో 17 శాతం రిజర్వేషన్ మాత్రమే ఇవ్వడం అనేది మోసమని విమర్శించారు. బీసీల కోసం పోరాడుతున్న నాయకుడు తీన్మార్ మల్లన్ననేనని ఏ బీసీ అభ్యర్థి అయినా సర్పంచ్, వార్డ్ మెంబర్ గా పోటీ చేయాలనుకుంటే, ఉమ్మడి నల్లగొండలో టిఆర్పి నాయకులను సంప్రదించి సహాయం పొందవచ్చు అని సూచించారు. బీసీ బిడ్డ పున్న కైలాస్ నేతను తొలగించమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రేవంత్ రెడ్డికి లేక రాయడం హాస్యాస్పదాయకం అన్నారు. డిసిసి అధ్యక్షుడిగా బీసీ బిడ్డ కైలాష్ నేతకు టిఆర్పి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఒక బీసీ బిడ్డ డీసీసీ అధ్యక్షుడు అయినందుకు సంతోషపడాలే తప్ప కడుపుమంట ఎందుకు అని ప్రశ్నించారు. విలేఖరుల సమావేశంలో టిఆర్పి జిల్లా నాయకులు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మర్డర్‌ను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరణ

దర్యాప్తులో హత్యగా తేల్చిన పోలీసులు

గద్వాల జిల్లాలో మాజీ సర్పంచ్ హత్య కేసు ఛేదన

గద్వాల,

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఓ మాజీ సర్పంచ్ కేసును పోలీసులు ఛేదించారు. ఇది హత్యగా ధృవీకరించారు. ఓ పక్కా ప్లాన్ ప్రకారం మాజీ సర్పంచ్‌ను మట్టుపెట్టారని గుర్తించారు. బొలెరో వాహనం వెనుక నుంచి ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ మాజీ సర్పంచి ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. అంతా రోడ్డు ప్రమాదమని భావించారు. కుటుంబ సభ్యులు మాత్రం ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా అనుమానించి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టి వారం రోజుల్లో కేసును ఛేదించారు. పైకి కనిపిస్తున్నట్లు అది ప్రమాదం కాదని.. రూ.25 లక్షలు సుపారీ ఒప్పందం కుదుర్చుకుని, నెల రోజులు రెక్కీ నిర్వహించి.. పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా నిర్ధరించారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడిని సుపారీ గ్యాంగ్‌తో హత్య చేయించడం జిల్లాలో సంచలనం రేపింది. కేసు వివరాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈనెల 21న నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడు ద్విచక్ర వాహనంపై గద్వాల నుంచి సొంతూరు నందిన్నెకు బయల్దేరారు. వెనుక నుంచి వచ్చిన బొలెరో ఆయన్ను బలంగా ఢీకొట్టింది. కొద్ది దూరం వాహనం సహా లాక్కెళ్లింది. ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బొలెరో ముందు భాగంలో బైక్ ఇరుక్కు పోయింది. దీంతో డ్రైవర్ సహా.. అందులో ఉన్నవారంతా పరారయ్యారు. ఈ ఘటనను తొలుత ప్రమాదంగా భావించారు. కానీ, కుటుంబ సభ్యులు మాత్రం ప్రమాదం జరిగిన తీరు చూసి ఉద్దేశ్య పూర్వకంగానే ఢీ కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసిన పోలీసులు వారం రోజుల్లో ప్రమాదం వెనక మిస్టరీని ఛేదించారు. రూ.25లక్షల సుపారీ కుదుర్చుకుని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా పోలీసులు నిర్ధరించారు. నందిన్నె గ్రామానికి చెందిన మిల్లు వీరన్న అలియాస్ కురువ వీరన్నకు.. మృతుడు చిన్నభీమ రాయుడికి మధ్య భూ వివాదాలు, రాజకీయ కక్షలు ఉన్నాయి.

# యూపిఐ లావాదేవీలపై ఛార్జీలు

ఎట్టకేలకు తప్పదంటూ ప్రకటించిన ఐసిఐసిఐ?




న్యూఢిల్లీ

యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న వేళ ఇటీవల కేంద్రం సుంకాలు విధించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ ప్రభుత్వం దీనిని తోసిపుచ్చింది. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు- ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గతవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు.ఇది ఎప్పటికీ ఉచితంగా ఉండకూడదు. దీనిపై ఛార్జీలు అవసరం. ఎవరో ఒకరు వాటిని భరించాలని అన్నారు. ఇప్పుడు చిన్నిచిన్న దుకాణాలు మొదలు మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ సిద్ధమైంది. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్ పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలుచేయనున్నట్లు- సమాచారం. ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్ పేమెంట్లు- నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు- ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు భరిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు- సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.

# ధర్మస్థలి మిస్టరీ మరణాలపై దర్యాప్తు

పారిశుధ్య కార్మికుడి చూపిన చోట తవ్వకాలు

తాజాగా తవ్విన చోట కొన్ని అవశేషాల గుర్తింపు


బెంగళూరు,

కర్ణాటకలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం 'ధర్మస్థల' లో అనుమానస్పద మరణాల మిస్టరీపై విచారణ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. శ్రీక్షేత్ర సమీపంలోని అటవీ ప్రాంతంలో కొన్ని శవాలను పూడ్చి పెట్టానని ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు చూపించిన ప్రదేశాల్లో తవ్వకాలు చేపట్టింది. ఇందులో ఓ చోట గురువారం కొన్ని అవశేషాలను గుర్తించారు. ఇప్పటివరకు ఈ కేసులో బయటపడిన తొలి ఆధారం ఇదే కావడం గమనార్హం. పారిశుద్ధ్య కార్మికుడి ఫిర్యాదు నేపథ్యంలో ఈ అనుమానాస్పద మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గత సోమవారం నుంచి సిట్ అధికారులు.. అతడిని వెంట తీసుకెళ్లి దర్యాప్తు చేపట్టారు. నేత్రావతి నది స్నానఘట్టానికి అవతలి వైపు ఉన్న ప్రాంతం నుంచి పరిశోధన ప్రారంభించారు. మృత దేహాలను పూడ్చిపెట్టినట్లుగా మొత్తం 13 చోట్లను అతడు గుర్తించగా.. ఆ ప్రాంతాల్లో తవ్వకాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే గురువారం ఆరో ప్రాంతంలో మానవ అవశేషాలు బయటపడ్డాయి. వాటిని ఫోరెన్సిక్ బృందం సేకరించి ల్యాబ్‌కు పంపించింది. ల్యాబ్‌లో పరీక్షించిన తర్వాతే వాటి గురించి వివరాలు తెలుస్తాయని సిట్ అధికారులు చెబుతున్నారు. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం.లో ఇటీవల మిస్టరీ మరణాలపై దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేశాడు. 1998 నుంచి 2014 మధ్య ఇక్కడ అనేక మంది మహిళలు, యువతులు హత్యకు గురయ్యారని.. వారి మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అవన్నీ అనుమానాస్పద రీతిలో అదృశ్యమైన వారివని, లైంగిక దాడులకు గురై చనిపోయినట్లు- అనుమానాలున్నట్లు- పేర్కొనడం అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. 2014 డిసెంబరులో తమ కుటుంబంలోని ఒక యువతిని కొందరు లైంగికంగా వేధిస్తుండడంతో తాము అజ్ఞాతం లోకి వెళ్లిపోయామని ఆ వ్యక్తి చెప్పినట్లు సమాచారం. మృతదేహాలను ఎవరు ఖననం చేయమన్నారు? వాటిని ఎవరి సహాయంతో తీసుకువెళ్లేవారు? తదితర ప్రశ్నలను సిట్ అధికారులు అడిగి అతడి నుంచి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక







### తెలుగు నేర్చుకుంటున్న


# ప్రియాంక చోప్రా..

సూపర్ స్టార్ మహేష్ బాబు- దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో పాన్ ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్ రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ 'వారణాసి' టైటిల్ అనౌన్స్‌మెంట్ హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో గ్రాండ్‌గా జరిగింది. మహేష్ ఫస్ట్‌లుక్, గ్లింప్స్‌తో జక్కన్న ప్రపంచానికి కొత్త రూపాన్ని పరిచయం చేస్తే, బాలీవుడ్ స్టార్ ప్రియాంక చోప్రా ఈవెంట్‌లో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారు. స్టేజ్‌పైకి వచ్చిన ప్రియాంక చోప్రా తెలుగులో "హలో హైదరాబాద్", "తగలబెట్టేద్దామా?" అంటూ అభిమానులను పలకరించడంతో హాల్ అంతా హర్షధ్వనులతో మార్మోగింది. ఈ క్యూట్ తెలుగు డైలాగులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈవెంట్ కోసం ప్రత్యేకంగా తెలుగు ప్రాక్టీస్ చేసిన వీడియోను కూడా ఆమె షేర్ చేయగా, ఆ డెడికేషన్‌పై నెటిజన్లు ఫిదా అవుతున్నారు. "సినిమాలో కంటె లైవ్ స్టేజ్‌పై తెలుగు మాట్లాడడం చాలా కష్టం" అంటూ ప్రియాంక చెప్పిన మాటలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక డైరీ మెయింటైన్ చేస్తున్నట్లు వెల్లడించారు. 'వారణాసి' చిత్రంలో ప్రియాంకనే హీరోయిన్ అని నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఆమె 'మందాకిని' పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ఆమె ఫస్ట్‌లుక్ భారీ హైప్ క్రియేట్ చేస్తుంది. గుహలో దేవతా విగ్రహాల మధ్య చీర కట్టుకుని గన్ పట్టుకుని కనిపించిన మాస్ అవతారం అందరినీ ఆశ్చర్యపరిచింది.

### ప్రేమిస్తే, సైరత్

# తరహాలో గుర్తుండి పోతుంది!

'ఖమ్మం, వరంగల్ సరిహద్దు ప్రాంతంలో జరిగిన ఓ వాస్తవ సంఘటన ఆధారంగా దర్శకుడు ఈ స్క్రిప్ట్ సిద్ధం చేశాడు. పరువు హత్యల తాలూకు ఎన్నో వార్తల్ని మనం విన్నాం. కానీ ఇంతటి దుర్మార్గం ఏ ప్రేమకథలోనూ జరగలేదనిపించింది' అన్నారు దర్శకుడు వేణు ఊడుగుల. ఆయన రాహుల్ మోపిదేవితో కలిసి నిర్మిస్తున్న చిత్రం 'రాజు వెడ్స్ రాంబాయి'. అఖిల్, తేజస్విని జంటగా నటించిన ఈ చిత్రానికి సాయిలు కంపాటి దర్శకుడు. ఈ నెల 21న విడుదలకానుంది. నిర్మాతలు బన్నీ వాసు, వంశీ నందిపాటి థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్మాతలు వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి విలేకరులతో మాట్లాడారు. వేణు ఊడుగుల మాట్లాడుతూ 'అందరు అనుకుంటున్నట్లు ఈ సినిమాకు విషాదకరమైన ముగింపు ఉండదు. ప్రేక్షకులు మంచి ఫీల్‌తో బయటికొస్తారు. ఈ సినిమా చూశాక అమ్మాయిల ప్రేమ విషయంలో వారి పేరెంట్స్ కొందరిలోనైనా మార్పు వస్తుందని ఆశిస్తున్నా. యథార్థ ఘటన ఆధారంగా సినిమా తీసినప్పటికీ..ఎక్కడా ఊరు పేరు, బాధితులైన వ్యక్తుల పేర్లను చెప్పలేదు. 7/జీ బృందావన కాలనీ, సైరత్, ప్రేమిస్తే తరహాలో ఈ సినిమా గుర్తుండిపోతుంది.





### రవీనా టండన్ తనయ

# టాలీవుడ్ ఎంట్రీ

సీనియర్ కథానాయిక రవీనా టండన్ తనయ రషా తడాని తెలుగు సినీరంగంలోకి అరంగేట్రం చేస్తున్నది. అగ్ర హీరో మహేష్‌బాబు సోదరుడు, దివంగత రమేష్‌బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేనిని హీరోగా పరిచయం చేస్తూ అగ్ర నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ సమర్పణలో ఓ చిత్రం తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఇందులో రషా తడాని నాయికగా ఎంపికైంది. అజయ్‌భూపతి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో మొదలుకానుంది. న్యూఏజ్ లవ్‌స్టోరీగా రూపొందించబోతున్నారు. హిందీలో 'అజాద్' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన రషా తడాని ఆ చిత్రంలోని 'ఉయ్ అమ్మా..' అనే పాటతో పాపులర్ అయింది. ఆమె తెలుగు చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. ఈ చిత్రానికి నిర్మాణ సంస్థ: చందమామ కథలు, నిర్మాత: పి.కిరణ్, రచన-దర్శకత్వం: అజయ్‌భూపతి.





# రోజూ హనీమూన్ లాగా..

ప్రియదర్శి, ఆనంది జంటగా నటించిన 'ప్రేమంటే' చిత్రం ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకురానుంది. నవనీత్ శ్రీరామ్ దర్శకుడు. 'థ్రిల్-యు ప్రాప్తిరస్తు' ఉపశీర్షిక. రానా దగ్గుబాటి సమర్పణలో పుస్కూర్ రామ్మోహన్ రావు, జాన్వి నారంగ్ నిర్మిస్తున్నారు. సుమ కనకాల కీలక పాత్రధారి. సోమవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. కొత్తగా పెళ్లైన జంట జీవితంలోని ప్రేమ, గొడవలు, సరదా సంఘటనలు, సంతోషాల కలబోతగా ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. 'లైఫ్ అంతా ఇలానే ఉంటే బాగుండు కదా.. రోజూ హనీమూన్‌లాగా..' అనే డైలాగ్ మెప్పించింది. ప్రియదర్శి తనదైన కామెడీతో ఆకట్టుకున్నాడు. సుమ కనకాల కానిస్టేబుల్ పాత్రలో కనిపించింది. ఆద్యంతం హాస్యప్రధానంగా ట్రైలర్ మెప్పించింది. సకుటుంబ సమేతంగా చూసి ఆనందించే చిత్రమిదని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, రచన-దర్శకత్వం: నవనీత్ శ్రీరామ్.



# తొలిసారి రవితేజ జోడీగా?

అగ్ర కథానాయిక సమంత కెరీర్‌లో స్పీడ్ పెంచింది. నటనతో పాటు నిర్మాణ బాధ్యతల్ని కూడా స్వీకరించి సత్తాచాటేందుకు సిద్ధమవుతున్నది. అనారోగ్య కారణాలతో కెరీర్ కాస్త మందగించడంతో తిరిగి పూర్వవైభవం దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఆమె నటిస్తూ నిర్మిస్తున్న 'మా ఇంటి బంగారం' సినిమా చిత్రీకరణ దశలో ఉంది. మరోవైపు నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'రక్త్‌బ్రహ్మాండ్'లో కూడా సమంత భాగమవుతున్నది. తాజాగా ఈ అమ్మడు తెలుగులో అగ్ర హీరో రవితేజ సరసన నటించబోతున్నదని తెలిసింది. ఒకవేళ ఈ వార్తే నిజమైతే వీరిద్దరి కాంబినేషన్‌లో ఇదే తొలిచిత్రమవుతుంది. శివ నిర్వాణ దర్శకత్వంలో క్రైమ్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కనుందని సమాచారం. రవితేజ తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' షూటింగ్ పూర్తిచేసుకుంది. సంక్రాంతికి విడుదలకానుంది. ఈ నేపథ్యంలో రవితేజ తన తదుపరి చిత్రాన్ని శివ నిర్వాణ దర్శకత్వంలో చేయబోతున్నారని, ఈ నెలాఖరులో ఈ సినిమా అధికారిక ప్రకటన ఉంటుందని అంటున్నారు. రవితేజ-శివ నిర్వాణ కాంబోకు సంబంధించిన వార్తల్లో నిజమెంతో తెలియాలంటే మరికొద్ది రోజులు ఆగాల్సిందే.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి తుమ్మల లేఖ

## ఖమ్మం అశ్వారావుపేట రోడ్డును వన్ టైం ఇంప్రూవ్మెంట్ (రెన్యువల్) చేయండి

## కొణిజర్ల, కల్లూరు, పెనుబల్లి, దమ్మపేట జంక్షన్ లను మరియు గ్రామాల పరిధులను ఆధునికరించండి

## 4 లైన్లు రహదారి, డివైడర్, సెంట్రల్ లైటింగ్ మరియు డ్రైన్లు మెరుగుపరచాలి

## రిజనల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్ కు సైతం లేఖ రాసిన మంత్రి

## సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి గడ్కరీ మరియు రిజనల్ ఆఫీసర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

కేంద్ర రహదారి రవాణా హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. అనంతరం కేంద్రమంత్రి తో ఫోన్లో మాట్లాడిన ఆయన ఖమ్మంఅశ్వారావుపేట జాతీయ రహదారిపై అత్యవసరంగా వన్ టైం ఇంప్రూవ్మెంట్ (రెన్యువల్) పనులు తక్షణమే చేపట్టాలని కేంద్ర మంత్రిని కోరారు. ఇప్పటికే ఈ రహదారి నాలుగు లైన్లుగా విస్తరించేందుకు డిపిఆర్ సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ పనులు ప్రారంభం కావాలంటే సంవత్సరం సమయం పడుతుందని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ రోడ్డు వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి అధ్వానంగా ఉందని ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి లేఖలో ప్రస్తావించారు. అంతరాష్ట్ర ప్రాధాన్యం కలిగిన ఖమ్మంఅశ్వారావుపేట రహదారి జాతీయ రహదారి 365%దీదీ%లో భాగమై, రాబోయే గ్రీన్‌ఫీల్డ్ హైవే మార్గంలోనూ ఉండటంతో ఈ మార్గానికి వ్యూహాత్మక ప్రాధాన్యం పెరిగిందని మంత్రి తుమ్మల చెప్పారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడ, వైజాగ్ పోర్టులకు వెళ్లే వాహనాలు మరియు హైదరాబాద్ నుండి ఆంధ్రకు వెళ్లే వాహనాలు కూడా అధికంగా ఈ రహదారినే వినియోగిస్తున్నట్టు తెలిపారు. అయితే ప్రస్తుత రహదారి తీవ్రంగా దెబ్బతినడం, గుంతల వల్ల ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ రోడ్డుకు పునరుద్ధరణ పనులు చేయడం అత్యవసరమని మంత్రి పేర్కొన్నారు.



**ప్రస్తుత పరిస్థితి అత్యవసర దశలో...**

రహదారిని ఫోర్ లైన్ గా విస్తరించేందుకు సిద్ధం చేసే పనులు ప్రారంభమైనప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా సిద్ధం చేయడానికి మరింత సమయం పడుతుందని మంత్రి తుమ్మల లేఖలో స్పష్టం చేశారు. భారీ ట్రాఫిక్, నిరంతర ప్యాచ్‌వర్క్, నాసిరకం ఉపరితలం కారణంగా %చీనాూ×% చేసిన మరమ్మత్తులు కూడా ఎక్కువకాలం నిలవడం లేదని మంత్రి తెలిపారు. దీనివల్ల ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

**4 లేన్ల రోడ్డు పూర్తి కావడానికి సమయం...**

4 లేన్ల రోడ్డు ప్రాజెక్టులు పూర్తికావడానికి సమయం పట్టే అవకాశం ఉన్నందున, ప్రస్తుత పై వన్ టైం ఇంప్రూవ్మెంట్ చేపట్టడం తప్పనిసరి అని మంత్రి తుమ్మల లేఖలో స్పష్టం చేశారు. ఈ రహదారిపై పనులు చేపట్టే సమయంలో ప్రస్తుత ఉపరితలం బలోపేతం చేసి, సౌకర్యవంతంగా మార్చాలని కోరారు. జగ్గయ్యపేట–కొత్తగూడెం వయా వైరా జాతీయ రహదారి మంజూరు కొరకు..జగ్గయ్యపేటకొత్తగూడెం వయా వైరా జాతీయ రహదారిని మంజూరు చేయాలని కేంద్ర రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ గారిని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారి 65 మీద ఉన్న జగ్గయ్యపేట నుండి జాతీయ రహదారి 30 మీద ఉన్న కొత్తగూడెం వరకు కొత్త జాతీయ రహదారి ఆమోదం లభిస్తే రెండు ప్రధాన జాతీయ రహదారులు అనుసంధానం కావడంతో పాటు తెలంగాణ%–%ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని మంత్రి పేర్కొన్నారు. జగ్గయ్యపేట నుండి బోనకల్, వైరా, తల్లాడ మీదుగా కొత్తగూడెం వరకు ఈ రహదారిని మంజూరు చేయాలని ఆయన కోరారు.ప్రస్తుతం ఈ మార్గం రాష్ట్ర రహదారిగా ఉన్నదని, దీనిని జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేసినట్లయితే భద్రాచలం దర్శనార్థం వచ్చే భక్తులకు కూడా మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించవచ్చని మంత్రి తెలిపారు. అంతేకాకుండా, ఈ రహదారి అభివృద్ధి ద్వారా ప్రధాన పరిశ్రమల క్లస్టర్ల మధ్య కనెక్టివిటీ మెరుగుపడటంతో జగ్గయ్యపేట సిమెంట్ పరిశ్రమలు, అలాగే కొత్తగూడెం, పాల్వంచ, అశ్వపురం, మణుగూరు ప్రాంతాల్లోని పరిశ్రమలకు రవాణా సదుపాయాలు గణనీయంగా మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కొణిజర్ల ,కల్లూరు, పెనుబల్లి, దమ్మపేట%శొ% జంక్షన్ల మరియు మున్సిపాలిటీ, గ్రామాల పరిధి అభివృద్ధి....కొణిజర్ల ,కల్లూరు మున్సిపాలిటీ,పెనుబల్లి, దమ్మపేట (మందలపల్లి) జంక్షన్లలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున వాటిని ఆధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని మంత్రి గడ్కరిని కోరారు. అలాగే ఈ ప్రాంతాల్లో కొత్తగా నాలుగు వరుసల రహదారి,సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, డ్రైనేజీ వ్యవస్థ వంటి ఏర్పాట్లు అత్యవసరమని, కాబట్టి వీటిని వెంటనే మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.ఇదే అంశంపై మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్పోర్ట్ హైవే ల రిజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్‌కూ వేరుగా లేఖ రాసినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

**ప్రజల భద్రత–జిల్లా కనెక్టివిటీ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలి**

ప్రమాదాల నియంత్రణ, రాకపోకల సౌలభ్యం, ఖమ్మం జిల్లాకు నిరంతర రహదారి అనుసంధానానికి ఈ పనులు అత్యంత కీలకమన్న మంత్రి తుమ్మల, అవసరమైన అనుమతులు, నిధులు వెంటనే మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. దీనికి స్పందించిన కేంద్రమంత్రి తక్షణమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

## వెలిమినేడు లో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎన్నికల పరిశోధకురాలు కొర్ర లక్ష్మి



**చిట్యాల : అక్షర కలం ( నవంబర్ 27 )**

పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర వేర్హౌసింగ్ డైరెక్టర్ ఐఏఎస్ కొర్ర లక్ష్మి అన్నారు. గురువారం రోజున నలగొండ జిల్లా చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ వద్దకు వెళ్లి అక్కడ నామినేషన్ వేసే అభ్యర్థులు పాటించాల్సిన సూచనలు, నియమాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే నామినేషన్ పత్ర తో పాటు అభ్యర్థులు సమర్పించాల్సిన ఇతర ధ్రువపత్రాల గురించి సిబ్బందిని ప్రశ్నించారు. అనంతరం నామినేషన్లు స్వీకరించే ఆర్వో గదిని మెటీరియల్ను ఇతర ఏర్పాట్లను పరిశీలించడమే కాకుండా నామినేషన్ల సందర్భంగా సిబ్బంది అనుసరిస్తున్న ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లను జరుగుతున్న తీరును చూసి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై అశోక్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, ఇన్చార్జ్ తాసిల్దార్ విజయ, తదితరులు పాల్గొన్నారు..

# చిట్యాల మండలంలో సర్పంచ్ కు 28, వార్డ్ మెంబర్లు 21 నామినేషన్ లు దాఖలు:

**చిట్యాల : అక్షర కలం నవంబర్ 27**

గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలకు సంబంధించి చిట్యాల మండలంలో నామినేషన్ల దాఖలు కార్యక్రమం అట్టాసంగా ప్రారంభమైంది. గురువారం రోజున చిట్యాల మండలంలోని క్లస్టర్ల వారిగా మొత్తం సర్పంచ్కు 28 మంది, వార్డులకు 21 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. మొత్తం మండలంలో 18 గ్రామ పంచాయతీలకు గాను 6 క్లస్టర్లను ఏర్పాటు చేయగా ప్రధాన పార్టీ బలపరిచిన అభ్యర్థులు మినహా ఇతరులు మొత్తం 28 మంది సర్పంచ్ కు, 21 వార్డు మెంబర్లకు నామినేషన్లు దాఖలు అయ్యాయి..

# 31,470/- రూపాయల విలువ గల గుట్కా ప్యాకెట్ల పట్టివేత: మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి.






**(అక్షర కలం, నారాయణపేట, జిల్లా, ప్రతినిధి, నవంబర్,27)**

మక్తల్ పట్టణ కేంద్రంలో ఆలంపల్లి రంగనాథ్ , తండ్రి,విజయ్ కుమార్ అనే వ్యక్తికి చెందిన కిరాణా షాపులో అంబర్ జర్ధ గుట్కా ప్యాకెట్లను నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ మక్తల్ పోలీసులు దాడులు నిర్వహించి 31,470/–రూపాయల విలువ గల గుట్కా ప్యాకెట్లను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి ఆలంపల్లి రంగనాథ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

# బీసీలను నమ్మించి మోసం చేశారు. సాయిని యాదగిరి,బిసి సంఘం జిల్లా నాయకులు

**వలిగొండ నవంబర్ 27 అక్షరకలం**

:బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి బీసీలను నమ్మించి మోసం చేశారని,బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి అన్నారు.గురువారం వలిగొండ మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లు చట్టబద్ధత ఇస్తామని నమ్మించి గొంతు కోశారన్నారు.ఈ క్రమంలో షెడ్యూల్ విడుదల చేసి బీసీలకు నమ్మకద్రోహం చేశారని,ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన,బీసీల ఉద్యమాన్ని ఆపేది లేదన్నారు. కేంద్ర,రాష్ట్ర,ప్రభుత్వాల మీద పెద్ద ఎత్తున పోరాటం చేసి 42 శాతం రిజర్వేషన్లు సాధించుకుంటామని



అన్నారు.ఈ సమావేశంలో బీసీ పట్టణ అధ్యక్షులు నానచర్ల రమేష్,పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే బాల్య వివాహాల నిర్మూలన

## – సిడబ్ల్యూసీ చైర్పర్సన్ భారతరాణి

## –ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా చూద్దాం

## – జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేల్పుల విజేత




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: ప్రజల భాగస్వామ్యంతో బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమవుతోందని, ఖమ్మం జిల్లాలో నేటి నుండి ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా చూద్దామని జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ గుంటుపల్లి భారతరాణి పిలుపునిచ్చారు. నవంబర్ 27 జాతీయ బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని స్థానిక గాంధీ చౌక్ నందు బాలికల జూనియర్ కళాశాలలో గురువారం వందరోజుల బాల్య వివాహ నిరోధక కార్యాచరణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ... బాల్య వివాహాల నిర్మూలన అనేది ప్రజల భాగస్వామ్యంతో కూడుకున్న అంశమని ప్రజలు, యువత, కౌమార బాలబాలికలు, అధికారులు ఇలా అందరి సమన్వయం, సమిష్టి కృషితో ప్రయత్నం చేస్తే 2030 లోపే బాల్య వివాహాలను మనం ఖమ్మం జిల్లాలో సమూలంగా నిర్మూలించవచ్చని పునరుద్ఘాటించారు. బాలికలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాతనే వివాహం గురించి ఆలోచించాలని బాలలకు సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, భేటీ పడావో బేటి బచావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల యొక్క విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల పట్ల నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాల్య వివాహాలు ఎవరైనా చేసినా, ప్రోత్సాహించినా చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాలల సమస్యల పరిష్కారానికి 'చైల్డ్ హెల్ప్ లైన్ 1098' కి ఫోన్ చేసి తెలపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి



చైతన్య జైనీ మాట్లాడుతూ.. ఆడపిల్లలు కౌమార దశలో వచ్చి మార్పుల పట్ల ఆందోళన పడకుండా అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో నివృత్తి చేసుకోవాలని రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకుంటూ చక్కని ఆరోగ్యంతో చదివి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తేవాలని తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో చదివే బాల బాలికలకు మత్తు పదార్థాలు, సామాజిక మాధ్యమాలు, చరవాణి వినియోగం పట్ల ప్రతి వారాంతంలో విషయాన్ని నిపుణులచే కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారిని సరైన మార్గంలో ఉండేలా చూస్తున్నామని తెలిపారు. యువత భవిష్యత్తు పట్ల సరైన అవగాహనతోటి చదువుకోవాలని, చెడు వ్యసనాలకు బానిసైతే జీవితం దుర్భరం అవుతుందని అన్నారు. ఎయిడ్ సంస్థ డైరెక్టర్ వాణి హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ.. తమ సంస్థ ద్వారా జిల్లాలో గత మూడేళ్లుగా బాల్యవివాహాల నిర్మూలన బాలలపై లైంగిక దాడి, బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణాలపై నిరంతరం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలకు పిల్లలకు అందరికీ అవగాహన కల్పిస్తూ 2030 లోపే బాల్యవివాహ రహిత జిల్లాగా ఖమ్మంను ప్రకటించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. అందుకు సహకరిస్తున్న జిల్లా స్థాయి అధికారులందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున డాక్టర్ డాక్టర్ బిందు శ్రీ హాజరై మాట్లాడుతూ.. చిన్న వయసులో బాల్యవివాహాలను చేయడం వలన బాలికలకు వచ్చే అనారోగ్య సమస్యలు, మానసిక, శారీరక ఇబ్బందులు, మాతా శిశు మరణాలు, రక్తహీనత, సుఖవ్యాధుల సంక్రమణం తదితర అంశాలపై వివరిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి బాలికలు తీసుకోవలసినటువంటి తగు జాగ్రత్తలపై సూచనలు చేశారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో విజేతలైన వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు బహుమతుల ప్రధానం, మెమొంటోలు సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే శిశు సంక్షేమ శాఖ ఉమెన్ హబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్లుల పోటీలలో విజేతలకు మెమొంటోలు సర్టిఫికెట్లను అతిధులు అందరి చేతులమీదుగా అందించడం జరిగింది. అనంతరం బాల్యవివాహాలను జరుపబోము, ప్రోత్సహించబోము అని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం నందు ఎయిడ్ సంస్థ జిల్లా కో–ఆర్డినేటర్ కె. శ్రీనివాస్, డైరెక్టర్ పోపూరి వాణి, హరి ప్రసాద్ రావు, షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ సెల్ బాధ్యులు ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, ఆరోగ్యశాఖ బాధ్యులు డాక్టర్ బిందుశ్రీ, శారద దుర్గ సుబ్రమణ్యం, వుమన్ హబ్ బాధ్యులు సమిరీన్, నరేష్, భాస్కర్ రాందాస్, రవీందర్, రవిచంద్ర, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

## సమాచారహక్కు మానవహక్కు లా సమితి సభ్యులు..

**అక్షర కలం నాగార్జునసాగర్ ః**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలంటూ సమాచారహక్కు మానవహక్కు లా సమితి సభ్యులు నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. సమాచారహక్కు మానవహక్కు లా సమితి రాష్ట్ర కోశాధికారి గొట్టిముక్కల శివశంకరా చారి మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో గత కొంతకాలంగా కోతుల బెడద అధికమైందని, కోతుల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, నందికొండ మున్సిపాలిటీ లో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని, మూలనపడ్డ చెత్త సేకరణ వాహనాలను తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని, పారిశుద్ధ్య కార్మికులకు రావలసిన ఐదు నెలల జీతభత్యాలను సైతం త్వరితగతిన అందించాలని తమ సంస్థ తరపున నందికొండ మున్సిపల్ కమిషనర్ చింత వేణుకు వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఇట్టి విషయమై మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి కోతుల నివారణకు , పబ్లిక్ టాయిలెట్స్ , చెత్త సేకరణ వాహనాలు కు సంబంధించిన చర్యలపై ఉన్నత అధికారులకు నివేదిక సమర్పిస్తామని,పారిశుద్ధ్య కార్మికులకు అందవలసిన ఐదు నెలల జీతాల విషయమై స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డికి పారిశుద్ధ్యకార్మికులతో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని , ఉన్నతాధికారులతో మాట్లాడి కార్మికులకు జీతాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు మానవ హక్కు ల సమితి సభ్యులు దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జి బద్రి తదితరులు పాల్గొన్నారు.




# జర్మనీలో పర్యటించాలంటూ మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం:



**హైదరాబాద్: నవంబర్ 27, ( అక్షర కలం న్యూస్):**



జర్మనీలో పర్యటించాలంటూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఆహ్వానం అందింది. టెక్నాలజీ, ఇండస్ట్రీ, ఇన్నోవేషన్, ఇంటర్నేషనల్ బిజినెస్ లో 'తెలంగాణ %-% జర్మనీ' మధ్య ద్వైపాక్షిక సహకారం మరింత బలోపేతమయ్యేలా తమ దేశంలో పర్యటించాలని జర్మన్ బుండెస్?టాగ్ (పార్లమెంట్) సభ్యుడు, ఏఎఫ్‌డీ పార్లమెంటరీ గ్రూప్ ఫారిన్ పాలసీ అధికార ప్రతినిధి, ఇండో-జర్మన్ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ ఛైర్మన్ మార్కస్ ఫ్రోహ్నమైయర్ ఆయనను ఆహ్వానించారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు జనవరిలో జర్మనీలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన జర్మనీ ప్రభుత్వ పెద్దలు, కీలక అధికారులు, అక్కడి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఇండస్ట్రి నిపుణులతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఈ హై లేవెల్ మీటింగ్స్ లో ఇండస్ట్రియల్ పార్టనర్‌షిప్స్, తెలంగాణలో ఇన్వెస్ట్ మెంట్ ఆపర్చునిటీస్, జర్మనీలో తెలంగాణ కంపెనీలకు మార్కెట్ యాక్సెస్ కల్పించడం, జర్మనీ %-% తెలంగాణ మధ్య టెక్నాలజీ ట్రాన్స్ ఫర్, ద్వైపాక్షిక సహకార బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించనున్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

**చెన్నూర్ నియోజకవర్గం, నవంబర్ 27 అక్షర కలం ప్రతినిధి:-**

జైపూర్‌లో కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో గురువారం సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ బలోపేతంపై ఈ సమావేశంలో విస్తృత చర్చ నిర్వహించారు. సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. కార్యకర్తలు సమన్వయంతో, కలిసి మెలిసి పని చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలమైన స్థాయిలో నిలవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. అధిక సంఖ్యలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచితే, ప్రాంతీయ అభివృద్ధి పనులు మరింత వేగంగా, భారీ స్థాయిలో జరుగుతాయని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సమర్థకులు సత్తా చాటి, భారీ మెజారిటీతో విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్, మందమర్రి, జైపూర్, కోటపల్లి పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# పంచాయతీ ఎన్నికలు నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో జరపాలి

## జనరల్ పరిశీలకులు రవి

**సూర్యాపేట అక్షర కలం**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ విసి ఛాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,జిల్లా ఎస్పి కే నరసింహ లతో కలిసి ఆయన గ్రామ పంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఓటర్లకు అవగాహన కల్పించితమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొని ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియలో పాల్గొనేలా చూడాలని అన్నారు.ఓటర్ స్లిప్స్ పంపిణిలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల పై వచ్చిన




పిర్యాదులను క్షేత్ర స్థాయి లో నిజ నిర్ధారణ చేసిన తర్వాతనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగులు ఎన్నికలలో అభ్యర్థులకు మద్దతు తెలిపిన, ప్రచారంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ మొదటి విడతలో సూర్యాపేట, ఆత్మకూరు




ఎస్,తుంగతుర్తి, తిరుమలగిరి, మద్దిరాల, నాగారం, నూతనకల్, జాజిరెడ్డిగూడెం మండలాలలోని 159 గ్రామ పంచాయతీ లకు,1442 వార్డులకు,రెండవ విడతలో చివ్వేంల, పెన్ పహాడ్, కోదాడ, మునగాల, అనంతగిరి, నడిగూడెం, మోతే, చిలుకూరు మండలాలలోని181 గ్రామ పంచాయతీ లకు, 1628 వార్డు లకు అలాగే మూడవ విడత హుజూర్నగర్, మఠంపల్లి, మెల్లచెర్వు, చింతలపాలెం, పాలకీడు, నేరేడుచర్ల,గరిడేపల్లి మండలాల్లోని 146 గ్రామ పంచాయతీ లకు, 1318 వార్డ్ లకు ఎన్నికలు జరుగుతున్నాయని మొత్తం ఓటర్లు 6,94,815 మంది ఉన్నారని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలు మొదటి విడతలో 44 , రెండవ విడతలో 49 , మూడవ విడతలో 38 ఏర్పాటు చేశామని వివరించారు. సమస్యాత్మక ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని అభ్యర్థుల ఖర్చులు లెక్కించుటకు 23 ఫ్లయింగ్ స్క్వాడ్లు,4 స్టాటిక్ టీములు నిరంతరం పర్యవేక్షణ చేస్తాయని,ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధమైన చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు.జిల్లా ఎస్పి కే నరసింహ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ సాఫీగా సాగేందుకు పోలీసు శాఖ నామినేషన్ కేంద్రాల వద్ద, పోలింగ్ కేంద్రాలలో భద్రత కొరకు బలగాలను ఏర్పాటు చేశామని అన్నారు.,ఎన్నికలు జరిగే రోజు ఎన్నికల సామాగ్రి పంపిణి నుండి ఓట్లు లెక్కింపు పూర్తి వరకు ఐదు దశలలో బందోబస్త్ ఏర్పాటు చేశామని గ్రామ పంచాయతీ ఎన్నికలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకున్నామని వివరించారు.

**సోషల్ మీడియా, గ్రీవెన్స్ సెల్ ప్రారంభం**

సోషల్ మీడియాలో రాజకీయ ప్రచారం, అసత్య ప్రచారం, ద్వేషపూరిత పోస్టులు, ఓటర్లను ప్రభావితం చేసే సందేశాలు, ఉద్రిక్తతలను రేకెత్తించే వ్యాఖ్యలు కఠినంగా నిషేధించబడినవని జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు .ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు, సూచనలు స్వీకరించి చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయబడిందనిఎన్నికల నియమావళి ఉల్లంఘనలువంటి అంశాలపై వెంటనే 6281492368 కు ఫిర్యాదు చేయవచు అని తెలిపారు.

**నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ను పరిశీలించిన పరిశీలకులు**

అర్వపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అర్వపల్లి, కాసరాబాద్ గ్రామ సర్పంచ్ లకు, వార్డు సభ్యుల ఎన్నిక నిమిత్తం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సమావేశమునకు జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డి ఎస్పి రవీందర్ రెడ్డి, జడ్పీ సి ఈ ఓ వివి అప్పారావు, డి పి ఓ యాదగిరి, డి ఎల్ పి ఓ లు నారాయణ రెడ్డి, పార్థ సారధి, నోడల్ అధికారులు, తదితరులు హాజరైనారు.

# ఎన్నికలు సజావుగా సాగే విధంగా పనిచేయాలి

**-సున్నిత పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసుకోవాలి**

**- ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్**




**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

ప్రతి ఉద్యోగి ఎన్నికల ప్రక్రియలో పూర్తి నిబద్ధత తో ఎన్నికలు సజావుగా సాగే విధంగా పనిచేయాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ ఉద్యోగులు, పంచాయతీరాజ్ ఉద్యోగులుకు గ్రామపంచాయతీ ఎన్నికల నియమావళి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులు తమ విధులను సమయపాలనతో, బాధ్యతతో నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నియమావళిలో బ్యాలెట్ పేపర్లను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి టీములు, జోనల్ ఆఫీసర్లు పూర్తి బాధ్యతతో పనిచేయాలని, పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే వరకు వాహనాలను సమకూర్చుకోవాలని, మ్యాన్ పవర్ ని కూడా ఏర్పాటు చేసుకోవాలని, సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసుకోవాలని, ఉద్యోగులు పరస్పర సహకారంతో ఎన్నికల విధులను నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ వెంకటాద్రి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విజయ సాధనలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకం

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రఘునాథరెడ్డి**

**మందమర్రి/ చెన్నూరు నవంబర్ 27 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి పట్టణంలోని బి1 క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర మైనింగ్, కార్మిక ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షంలో ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలు పరస్పర సమన్వయంతో, క్రమశిక్షణతో, బాధ్యతాత్మక భావంతో పనిచేయడం ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలపరిచే అవకాశం ఉందని స్పష్టం చేశారు. పార్టీ విజయసాధనలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. అత్యధిక స్థానాలను కాంగ్రెస్ అభ్యర్థులు గెలుచుకున్న



పక్షంలో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా, విస్తృత స్థాయిలో అమలు కాగలవని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సమర్థకులు ఐకమత్యంతో కృషి చేసి ఘనవిజయం సాధించాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని రఘునాథ రెడ్డి పిలుపునిచ్చారు.

# తొలిరోజు "నామినేషన్ల" ప్రశాంతం

**సర్పంచ్ స్థానాలకు 421, వార్డు స్థానాలకు 234 నామినేషన్లు**

**అత్యధికంగా నార్కెట్పల్లి, అత్యల్పంగా గట్టుపల్ మండలంలో నామినేషన్లు**

**-వివరాలు వెల్లడించిన ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్**

**-మీడియా, ఎంసిఎంసి కేంద్రాల ప్రారంభం**

**అక్షరకలం ప్రతినిధి నల్గొండ**

గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడత ఎన్నికలు జరిగే నల్గొండ, చండూరు డివిజన్లలో మొదటి రోజు నామినేషన్లు ప్రశాంతంగా ముగిసినట్లు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ తెలిపారు.గురువారం అయన గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా కేంద్రం, ఎమ్సిఎంసి కేంద్రాలను రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ మొదటి విడత నల్గొండ, చండూరు డివిజన్లోని 14 మండలాలలో 318 గ్రామపంచాయతీలకు సంబంధించి నామినేషన్లను స్వీకరించడం జరిగిందని తెలిపారు. రెండవ విడతన 10 మండలాలలోని 252 గ్రామపంచాయతీలకు ఈ నెల 30 న, మూడవిడతన 9 మండలాల్లో 269 గ్రామపంచాయతీలకు డిసెంబర్ 3 న నామినేషన్లను స్వీకరించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పిఓ, ఏపిఓలకు శిక్షణ కార్యక్రమాలను ఇవ్వడం జరిగిందని, 285 రూట్లు, 177 మంది జోనల్ అధికారులను నియమించడం జరిగిందని, అలాగే పోలింగ్ సిబ్బందిని, అవసరమైన వాహనాలు, బ్యాలెట్ పేపర్లు, అన్ని రకాల సామాగ్రిని సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఎన్నికలపై సమీక్షలు నిర్వహించడం జరుగుతున్నదని వెల్లడించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల సక్రమ నిర్వహణకు అన్ని అంశాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని,ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.సమాచార శాఖ సహాయ



సంచాలకులు యు.వెంకటేశ్వర్లు,కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, ఏపిఆర్ఓ భీమేష్, ఎస్ ఏ. శ్రీనివాసులు, ఆర్ఏ యాదయ్య, తదితరులు ఉన్నారు.

**అత్యధికంగా నార్కట్పల్లి మండలంలోనే....**

మొదటిరోజు నామినేషన్ల ప్రక్రియలో అత్యధికంగా నార్కెట్పల్లి మండలంలో అత్యల్పంగా గట్టుపల్ మండలంలో నామినేషన్లు దాఖలు అయ్యాయి. చండూరు, చిట్యాల మండలాలలో సర్పంచ్ స్థానాలకు 29, వార్డు స్థానాలకు 21 నామినేషన్లు, గట్టుప్పల్ లో 10, 4, కనగల్ 44, 7, కట్టంగూరు 23, 21, కేతేపల్లి 31, 10, మర్రిగూడ 21, 9, మునుగోడు 33, 20, నకిరేకల్ 21,11, నల్లగొండ 25, 16, నాంపల్లి 27, 16, నార్కట్పల్లి, 43, తిప్పర్తి 47, 25, శాలిగౌరారం మండలంలో సర్పంచ్ స్థానాలకు 34, వార్డు స్థానాలకు 10 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

# నిబద్ధత గల కమ్యూనిస్టు పోటు ప్రసాద్

### -ఆశయాన్ని ఆచరణలో చూపిన మహోన్నతుడు

### -వర్ధంతి సభలో బాగం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: నిబద్ధత గల కమ్యూనిస్టు పోటు ప్రసాద్ అని తుది శ్వాస వరకు పార్టీ విస్తరణ కోసం, పేదల అభ్యున్నతి కోసం కృషి చేశారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన మహోన్నతుడు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రథమ వర్ధంతి సభ గురువారం సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఎస్కె జానిమియా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హేమంతరావు. మాట్లాడుతూ సాయుధ పోరాట వారోత్స కుటుంబంలో జన్మించిన పోటు ప్రసాద్ తుదిశ్వాస వరకు అదే పంథాను కొనసాగించారన్నారు. విద్యార్థి దశలో విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ముఖ్యంగా ఖమ్మంలో పిజి కళాశాల సాధన కోసం జరిగిన విద్యార్థి ఉద్యమంలో పోటు ప్రసాద్ క్రియాశీలక భూమిక పోషించారని ఆయన తెలిపారు. కార్మిక సంఘ నాయకునిగా పని చేసిన పోటు ప్రసాద్ సంఘటిత, అసంఘటిత రంగాలలో బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించారన్నారు. సుదీర్ఘ కాలం కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసిన ప్రసాద్ ఎటువంటి విమర్శకు తావివ్వలేదని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిగా జిల్లాలో పార్టీ శాఖల పునర్ నిర్మాణంపై దృష్టిసారించి సఫలీకృతడయ్యారన్నారు. నాయనమ్మ యర్రమ్మ, తండ్రి రాఘవయ్య వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న పోటు ప్రసాద్ స్పష్టమైన రాజకీయ సైద్ధాంతిక అవగాహన కలిగి ఉండడంతో పాటు సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకు పోవడంలోనూ ఆయన సఫలీకృతుడయ్యారని హేమంతరావు తెలిపారు. ఒక సంక్లిష్ట పరిస్థితుల్లో పోటు ప్రసాద్ వర్ధంతి సభను జరుపుకుంటున్నామని ఒక పక్క కమ్యూనిస్టు పార్టీ శత వసంత సంబురాలు ఖమ్మంలో జరగబోతున్నాయని ఈ సమయంలో పోటు ప్రసాద్ లేని లోటు అడుగడుగునా కనిపిస్తుందన్నారు. జాతీయ మహాసభలను ఖమ్మంలో నిర్వహించాలని తలపెట్టిన ఆలోచన పరుడు ప్రసాద్ అని ఆయన వర్ధంతి సందర్భంగా ప్రసాద్ ఆలోచనలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకు పోవడమే మనం ఆయనకు ఇచ్చే సరైన నివాళి అన్నారు. అభ్యుదయవాదిగా, నికార్సయిన కమ్యూనిస్టుగా జీవించిన ప్రసాద్ కమ్యూనిస్టు ఉద్యమం ఉన్నంత కాలం చిరస్థాయిగా నిలిచి ఉంటారని హేమంతరావు తెలిపారు. అంతకు ముందు పోటు ప్రసాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వర్ధంతి సభలో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా,సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్, బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, పోటు ప్రసాద్ తనయుడు సాత్విక్, సతీమణి నిర్మల, సోదరి పోటు కళావతి తదితరులు పాల్గొన్నారు..






### 40వ డివిజన్లో...

సిపిఐ నాయకుడు పోటు ప్రసాద్ ప్రథమ వర్ధంతి సభను 40వ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. ఆయన స్మారక స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. స్థూపానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ 1/2సందర్భంగా కార్పొరేటర్ బిజి క్లెమెంట్ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ 40వ డివిజన్లో పార్టీ శాఖ ఏర్పాటుకు పోటు ప్రసాద్ విశేష కృషి చేశారని ఆయన సమక్షంలో అనేక మంది సిపిఐలో చేరిన కొద్ది రోజులకే ప్రసాద్ మరణించడం అత్యంత బాధాకరమన్నారు. అట్టడుగు వర్గాలకు దన్నుగా నిలిచే ప్రసాద్ మృతి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, నగర కార్యదర్శి ఎస్కె జానిమియా, పోటు కళావతి, తోట రామాంజనేయులు, గాదె లక్ష్మి నారాయణ, పోటు పూర్ణ, వరదా నర్సింహారావు, పోటు నిర్మల, పలువురు సిపిఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరా నగర్ పైలాన్ వద్ద :

ఇందిరా నగర్ పైలాన్ వద్ద పోటు ప్రసాద్ ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పోటు ప్రసాద్ స్మారక స్థూపానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్ తనయుడు సాత్విక్ పోటు ప్రసాద్ స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని సిపిఐ నాయకులు ప్రారంభించారు. వందలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొని పోటు ప్రసాద్కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, నాయకులు ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, పోటు నిర్మల. తాటి వెంకటేశ్వరరావు, పగడాల మల్లేష్, ఏనుగు గాంధీ, వరదా నర్సింహారావు, బండారుపల్లి నవీన్, సత్యనారాయణరెడ్డి, వెంకన్న, నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, ఆముదాల వెంకన్న, జాకీర్, తాటి నిర్మల, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు..

## ఆర్థిక సహాయం చేసిన సాగర్ ఆసుపత్రి సిబ్బంది



**అక్షర కలం నాగార్జునసాగర్ :**

నాగార్జునసాగర్ లోని కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో పేషంట్ కేర్ గా విధులు నిర్వహిస్తున్న సతీష్ గౌడ్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆసుపత్రి సిబ్బంది ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సతీష్ కూతురు పేరు మీద 50 వేల రూపాయలు, కొడుకు పేరు మీద 15 వేల రూపాయలు మొత్తం 65 వేల రూపాయలను పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి సతీష్ భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ భాను ప్రసాద్, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 27:**

రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని గుల్లకోట, మిట్టపల్లి, సూరారం గ్రామాలకు గుల్లకోట గ్రామపంచాయతీ, పోతపల్లి, అంకతిపల్లి, లక్ష్మీపూర్ గ్రామాలకు పోతపల్లి గ్రామపంచాయతీ, చందారం, హనుమంతుపల్లి, రంగపేట గ్రామాలకు చందారం గ్రామపంచాయతీలలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు చేపట్టిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 3 విడతలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా మొదటి విడతలో 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించకూడదని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారిని మాత్రమే అనుమతించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం ఇటిక్యాల గ్రామంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టిన పోస్ట్ మార్టం గది నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు


### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 27:
రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొదటి విడత ఎన్నికలలో 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎంసిఎంసి, ఎంసిసి, ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల పంపిణీ, ప్రచారం, అక్రమ నగదు రవాణా, ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టిలోకైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ నం.08736- 250501 లో ఫిర్యాదు చేయవచ్చని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని తెలిపారు.



## రైతుల ఖాతాలలో వరిధాన్యం నగదు జమ

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 27:**

జిల్లాలో 2025-26 సీజన్ కు సంబంధించి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య ప్రకటనలో తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులకు మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని విక్రయించిన రైతుల వివరాలు ఆన్ లైన్ చేసిన వారి ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గురువారం జిల్లాలోని ఇటిక్యాలలో మెప్మా ఆధ్వర్యంలో, గుల్లకోటలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు.

## దీక్షా దివాస్ కార్యక్రమం విజయవంతం పై సన్నాహక సమావేశం...

**(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి, నవంబర్,27)**

నారాయణపేట: ఈ నెల 29వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే దీక్షా దివస్ కార్యక్రమం విజయవంతం చేయడానికి నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం లో గురువారం నారాయణపేట మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు యస్.రాజేందర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు.... .నవంబర్ 29వ తేదీన దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించవలసిన విధివిధానాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ పదాదికారులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....




## విద్యార్థులకు భారతీయ కళా మహోత్సవ్ ను సందర్శించే అవకాశం

### -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### అరుదైన అవకాశం దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థినిలు

### గురువారం నల్గొండ జిల్లా నుండి కళా మహోత్సవ్ కు వెళ్లిన 50 మంది విద్యార్థినిలు, 9 మంది ఉపాధ్యాయులు

### ప్రత్యేక బస్సులలో విద్యార్థినిలను కళా మహోత్సవ్ కు పంపించిన జిల్లా కలెక్టర్

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

చదువే అన్నింటికీ మూలమని, చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని ప్రగాఢంగా విశ్వసించే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన పర్యటనల్లో భాగంగా ఎక్కడికి వెళ్లినా ముందుగా పాఠశాలలను, కేజీబీవీలను సందర్శించడం అలవాటు. పాఠశాలలను సందర్శించడమే కాకుండా, ప్రత్యేకించి అమ్మాయిల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారిలో ఉన్న విద్యాసామర్థ్యాలను పరిశీలించి వారిని ప్రోత్సహించే విధంగా ప్రశ్నలు, జవాబులు రాబట్టి వారికి చాక్లెట్లు పంపిణీ చేసి వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతారు. ఇందులో భాగంగానే పదవ తరగతి లో ఉత్తమ గ్రేడ్ లు సాధించిన విద్యార్థులను తన స్వంత డబ్బులతో విద్యార్థినిలకు ఫ్లైట్లో విహారయాత్రకు పంపించిన విషయం తెలిసిందే. అలాగే ఈనెల 22 నుండి 30 వరకు సికింద్రాబాద్ లోని బొల్లారంలో ఉన్న రాష్ట్రపతి నిలయంలో నిర్వహిస్తున్న భారతీయ కళా మహోత్సవ్ కు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలల నుండి 50 మంది విద్యార్థులను పంపించడం జరిగింది. ఈ మేరకు గురువారం ఆమె జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి విద్యార్థినిలు వెళ్లే ప్రత్యేక బస్సులకు జండా ఊపి పంపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుతోపాటు, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, కలలు, తదితర అంశాల పట్ల అవగాహన కోసం వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, అందుకే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీల నుండి విద్యార్థినిలను ఎంపిక చేసి కళా మహోత్సవ్ కు పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి అల్పాహారం, భోజనం, సాయంత్రం స్నాక్స్ వంటివి ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రపతి భవన్ కు వెళ్ళిన విద్యార్థులు అక్కడి రోజ్ గార్డెన్, రాక్, నక్షత్ర, హెర్బల్ ఉద్యానవనాలు, ఫోటో గ్యాలరీ, యోగ జోన్, మ్యూజికల్ ఫౌంటెన్స్, చిల్డ్రన్స్ పార్క్, 120 ఫీట్ల ఎత్తైన ఫ్లాగ్, 150 సంవత్సరాల టాకింగ్ ట్రీ, తదితరాలను చూసి విద్యార్థులు గొప్ప అనుభూతి పొందారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ఉన్నారు.

# మీడియా సెంటర్ ను ప్రారంభించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి




అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ఎఫ్ 3 లో ఉన్న డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎన్నికల సజావు నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు, ఎన్నికలు సక్రమంగా నిర్వహించడంలో పాత్రికేయులు తమ వంతు పాత్ర పోషించాలని, ఎతికల్ ఓటింగ్, ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించాలని, ఎన్నికలకు సంబంధించి సరైన సమాచారం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మీడియా సెంటర్ ద్వారా పాత్రికేయులకు అవసరమైన సరైన సమాచారం సకాలంలో అందించడం జరుగుతుందని, ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఊహాగానాలకు చెందిన వార్తలను వెరిఫై చేసుకోకుండా రాయవద్దని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా మీడియా సెంటర్ లోని ఎంసిఎంసీ కమిటీని సంప్రదించి అనుమతి తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్, డిపిఓ ఆశాలత, అదనపు పిఆర్వో ఎండి. అయూబ్ ఖాన్, ఎంసిఎంసి కమిటీ సభ్యులు, కార్యాలయ టైపిస్ట్ ప్రవళిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీష్, సిబ్బంది చింతల శ్రీనివాస్ రావు, చావా నారాయణ, తాజుద్దీన్, మంగ, సంబంధిత అధికారుల పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సంతోషాన్ని కలిగించే సంతృప్తికరమైన అభిరుచి అలవాటుగా ఉండాలి.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## చిన్నప్పటి నుండి తపాలా స్టాంపులను అసక్తిగా సేకరించాను

## వివిధ రకాల స్టాంపులతో దేశ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి ప్రతిబింబిస్తాయి

## డి.పి.ఆర్.సి. భవనంలో నిర్వహిస్తున్న ఖమ్మం జిల్లాస్థాయి




ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

తమకు సంతోషాన్ని కలిగించే సంతృప్తికరమైన అభిరుచి ప్రతి ఒక్కరికి అలవాటుగా ఉండాలని, దాని వలన వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, జిజ్ఞాస పెరగడానికి దోహదపడుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.డి.పీ.ఆర్.స భవనంలో గురువారం జిల్లా తపాలా శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే ఖమ్మం జిల్లా స్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ 2025 ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఏర్పాటు చేసిన వివిధ రకాల తపాలా స్టాంపుల ప్రదర్శనను విద్యార్థులతో కలిసి అసక్తిగా కలెక్టర్ తిలకించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ చిన్నతనంలో తాను పోస్టల్ స్టాంపులను చాలా ఆసక్తితో సేకరించేవాడినని, స్నేహితులతో తపాలా స్టాంప్ లను మార్చుకొని చాలా పెద్ద కలెక్షన్ పెట్టుకునే వాడినని గుర్తు చేసుకున్నారు. ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్నడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.చిన్నతనంలో కరీంనగర్ జిల్లాకు చెందిన చాలా మంది ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లే వారని, స్నేహితుల పేరెంట్స్ గల్ఫ్ దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి స్టాంపులు తీసుకుని రావాలని కోరినట్లు కలెక్టర్ తెలిపారు. స్టాంపుల సేకరణ చాలా సంతోషాన్ని కలిగించిందని, అది ఒక దేశ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి, విజ్ఞానం చూపిస్తుందని అన్నారు. ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ పిల్లలకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి ఒక్క వ్యక్తికి ఆనందాన్ని కల్గించే ఒక హాబీ తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. హాబీ మన వ్యక్తిత్వం, పరిశోధనతత్వం, ఆత్మవిశ్వాసం, జిజ్ఞాస, క్రమశిక్షణ పెరగడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రస్తుత జనరేషన్ ఎక్కువ డిజిటల్ వైపు అడుగులు వేస్తుందని, ఔట్ డోర్ యాక్టివిటిస్, స్నేహితులతో బయట ఆడుకోవడం చాలా తగ్గిపోయిందని, దీని వలన లాభాల కంటే నష్టం ఎక్కువగా జరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. పిల్లలు డిజిటల్ ప్లాట్ ఫారం మొబైల్, ఇన్స్టగ్రామ్, ఫేస్బుక్, వాట్సప్, యూట్యూబ్ లలో తక్కువ సమయం గడపాలని కలెక్టర్ సూచించారు.ఫిలాటెలిక్ అలవాటు పోస్టల్ స్టాంపు సేకరణ చాలా ఆనందం



కలిగిస్తుందని, మనం కొంచెం శ్రమ పెట్టి సేకరించిన స్టాంపులు లేదా ఇతర హాబీల వలన మనకు అధిక సంతృప్తి వస్తుందని అన్నారు. పోస్టల్ స్టాంపు సేకరణ అలవాటు భవిష్యత్తు తరాలకు అందించాలని కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా పోస్టల్ భీమాపాలసీ పరిహారం చెక్కులను లబ్ధిదారులకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందజేశారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ పర్యవేక్షకులు వీరభద్ర స్వామి, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్‌ఛార్జిగా ప్రతాపని మోహన్‌రావు నియామకం.



అక్షర కలం /ఇల్లందు:

ఇల్లందు నియోజకవర్గ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్‌ఛార్జిగా ప్రతాపని మోహన్‌రావును నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం జిల్లా కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ ప్రొద్దుటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యుల సంక్షేమం, ఆర్థిక పురోగతికి కార్పొరేషన్ చేపట్టిన పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా మోహన్‌రావు సమర్థవంతంగా పనిచేస్తారని విశ్వసిస్తున్నాం అని తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకి చేరేలా సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.బాధ్యతలు స్వీకరించిన ప్రతాపని మోహన్‌రావు మాట్లాడుతూ సమాజ అభ్యున్నతి కోసం కృషి చేస్తానన్నారు. అర్హులైన పేద ఆర్యవైశ్య కుటుంబాలకు కార్పొరేషన్ పథకాలను పారదర్శకంగా అందించేందుకు నిబద్ధతతో పని చేస్తాను అని తెలిపారు. ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర చైర్మన్ కల్వ సుజాత, జిల్లా ఇన్‌ఛార్జ్ నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రుల అను, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ డైరెక్టర్ కండె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆశీర్వదిస్తే పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా ...మానే రామకృష్ణ వెల్లడి

అక్షర కలం/భద్రాచలం

భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ బలపరుస్తున్న మానే రామకృష్ణ గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మానే రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలు తనను ఆశీర్వదిస్తే భద్రాచలం పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని వెల్లడించారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన భద్రాచల రామ క్షేత్రంకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు తన వంతు శాయాశక్తులా ప్రయత్నిస్తానన్నారు.పట్టణంలో ఉన్న ఇరవై వార్డులలో రహదారుల, డ్రైన్ల సమస్యలను పరిష్కరించి వీధి వీధిలో విద్యుత్ వెలుగులను నింపుతానన్నారు. పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించి డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేసి పట్టణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజా దర్బారు నిర్వహించి, తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. పట్టణ బ్యూటిఫికేషన్ లో భాగంగా మరిన్ని పార్కులు ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణన్ని నెలకొల్పుతామన్నారు. గిరిజన,గిరిజనేతరులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా శాంతియుత వాతావరణంలో పట్టణాన్ని నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. తాగునీటి సమస్య లేకుండా చూస్తానని, వరదల సమయంలో స్లీసులు లీక్ కాకుండా పటిష్ట చర్యలకు మాస్టర్ ప్లాన్ చేస్తామని వెల్లడించారు. విద్య, వైద్య, విద్యుత్తు సమస్యలు లేకుండా చూస్తానన్నారు. అదేవిధంగా యువతకు క్రీడ అభివృద్ధికి చేయూతనిస్తానన్నారు. నిరుద్యోగులకు గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి పరిచి వారి ఉపాధి,ఉద్యోగ అవకాశాలకు చర్యలు తీసుకుంటానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టెంపుల్ సిటీ అభివృద్ధికి బీజం పడిందని ఆయన గుర్తు చేశారు



## ప్రజలు ఆశీర్వదిస్తే పట్టణాన్ని అభివృద్ధి చేస్తా.. పూనెం కృష్ణ దొరవెల్లడి

అక్షర కలం/భద్రాచలం

భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ బలపరుస్తున్న పూనెం కృష్ణ దొర గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పూనెం కృష్ణ దొర మాట్లాడుతూ ప్రజలు తనను ఆశీర్వదిస్తే భద్రాచలం పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని వెల్లడించారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన భద్రాచల రామ క్షేత్రంకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు తన వంతు శాయాశక్తులా



ప్రయత్నిస్తానన్నారు.పట్టణంలో ఉన్న ఇరవై వార్డులలో రహదారుల, డ్రైన్ల సమస్యలను పరిష్కరించి వీధి వీధిలో విద్యుత్ వెలుగులను నింపుతానన్నారు. పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించి డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేసి పట్టణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజా దర్బారు నిర్వహించి, తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. పట్టణ బ్యూటిఫికేషన్ లో భాగంగా మరిన్ని పార్కులు ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణన్ని నెలకొల్పుతామన్నారు. గిరిజన,గిరిజనేతరులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా శాంతియుత వాతావరణంలో పట్టణాన్ని నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. తాగునీటి సమస్య లేకుండా చూస్తానని, వరదల సమయంలో స్లీసులు లీక్ కాకుండా పటిష్ట చర్యలకు మాస్టర్ ప్లాన్ చేస్తామని వెల్లడించారు. విద్య, వైద్య, విద్యుత్తు సమస్యలు లేకుండా చూస్తానన్నారు. అదేవిధంగా యువతకు క్రీడ అభివృద్ధికి చేయూతనిస్తానన్నారు. నిరుద్యోగులకు గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి పరిచి వారి ఉపాధి,ఉద్యోగ అవకాశాలకు చర్యలు తీసుకుంటానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో టెంపుల్ సిటీ అభివృద్ధికి బీజం పడుతుందని ఆయన అన్నారు.

## గిరిజన లంబాడి సంఘాల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జేఏసీ మహిళా విభాగం చైర్మన్ గా బానోత్ గంగాబాయ్, అధికార ప్రతినిధిగా రవి రాథోడ్ నియామకం.

అక్షర కలం /ఇల్లందు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన లంబాడీ సంఘాల జె. ఏ. సి మహిళా విభాగం చైర్మన్ గా బానోత్ గంగా బాయిని, రవి రాథోడ్ ను అధికార ప్రతినిధి గా ఎన్నుకోబడటం జరిగిందని జిల్లా జాక్ చైర్మన్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. గురువారం జరిగిన జిల్లా లంబాడీ సంఘాల సమావేశంలో ఈ నియామకాన్ని అందరు ముక్త కంఠంతో ఏకగ్రీవంగా ఆమోదించడం విశేషంగా ఆయన తెలిపారు. సమాజ శ్రేయస్సుకోసం, జాతి మనుగడకోసం, మహనీయులు చేసిన పోరాటాల స్ఫూర్తితో, గిరిజన లంబాడీలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన, చట్టాల పరిరక్షణే లక్ష్యంగా స్వేచ్ఛా, సమానత్వం, సమన్యాయం అనే నినాదంతో గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి ( జి ఎల్ ఎస్ జేఏసీ )ఏర్పడిందని తెలియజేసారు. గిరిజన లంబాడీలపై జరుగుతున్న దాడులను, అసమానతలను తొలగించెందుకు గొప్ప ఆశయంతో ఏర్పడ్డ గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి (జి ఎల్ ఎస్, జే ఏ సి) లో ఆత్మ విశ్వాసంతో క్రమశిక్షణ కలిగి సిద్ధాంతాలకు, సమిష్టి నిర్ణయాలకు కట్టుబడి పోరాట పటిమ కలిగిన నాయకురాలిగా, జాతి అభ్యున్నతికి కృషి చేయాలని ఆశిస్తూ జిల్లా జాక్ చైర్మన్ లక్ష్మణ్ నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. బిజెపి నాయకులు, విద్యావేత్త, అయినటువంటి బోడ పునియా నాయక్ సతీమణి అయిన గంగా బాయి టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రముఖ పాఠశాల గ్రావిటి ప్రీమియర్ స్కూల్ డైరెక్టర్ గాను, అనేక సంఘ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బిజెపి పార్టీ కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్న తను లంబాడి బంజారాల అభివృద్ధికి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ ఫలాలను హక్కులను పొందేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు.



# స్థానిక ఎన్నికల నామినేషన్లుతో వేడెక్కిన భద్రాద్రి







అక్షర కలం/ భద్రాచలం

ఒకటో వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గడిపల్లి హనుమంతరావు వార్డ్ మెంబర్గా నామినేషన్ దాఖలు రెండో వార్డ్ లో కాంగ్రెస్ అభ్యర్థి బొంబోతుల రాజు వార్డ్ మెంబర్గా నామినేషన్ రెండో వార్డ్ లో టిఆర్ఎస్ అభ్యర్థిగా రేపాక పూర్ణచంద్రరావు వార్డ్ మెంబర్గా నామినేషన్ ఏడవ వార్డులో టిఆర్ఎస్ అభ్యర్థిగా కావూరు గోపి నామినేషన్ ఏడవ వార్డులో టిడిపి జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థి అక్కల జ్యోతి వార్డ్ మెంబర్గా నామినేషన్ పద్నాలుగో వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా యనమల అశోక్ కుమార్ నామినేషన్ పదహారో వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రత్నం కవిత వార్డు మెంబర్ గా నామినేషన్ దాఖలు ఈ యొక్క వార్డులలో అభ్యర్థులు పోటాపోటీగా బరిలోకి దిగారు



# శాంతి భద్రతల పరిరక్షణకు మక్తల్‌లో పోలీసుల మాక్ డ్రిల్





– అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్

... ప్రజల భద్రత, తక్షణ స్పందన కోసం, మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహణ.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,27)

నారాయణపేట జిల్లా:జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ మరియు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు మక్తల్ పట్టణ కేంద్రంలోని బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మైదానంలో మక్తల్ పోలీసులు, ప్రత్యేక సాయుధ బలగాలు కలిసి విస్తృత స్థాయిలో మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది అని అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హక్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, పోలీసు సిబ్బందికి మాబ్ కంట్రోల్‌లో అనుసరించాల్సిన విధానాలు, కార్యాచరణ ప్రణా ళికలు, గందరగోళ లేదా అత్యవసర పరిస్థితులు నెలకొన్నప్పుడు తక్షణ స్పందన సామర్థ్యం, ప్రజల ప్రాణ రక్షణకు చేపట్టాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడిందని ఆయన పేర్కొన్నారు. మాక్ డ్రిల్‌లో భాగంగా ఫుట్ ఫార్మేషన్, టీమ్ కోఆర్డినేషన్,హెచ్చరిక విధానాలు,చట్టపరమైన చర్యల అమలు పద్ధతులు వంటి అంశాలను సిబ్బంది ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. ఈ శిక్షణ ద్వారా పోలీసులు అనూహ్య పరిస్థితుల్లో మరింత చాకచక్యంగా, సురక్షితంగా ఎలా స్పందించాలో అవగాహన పొందారని అదనపు ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రత పోలీసుల ప్రధాన బాధ్యత అని, ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, ప్రొఫెషనలిజం, సేవాభావంతో మాబ్ కంట్రోల్ నిర్వహించగలగాలి అని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్లులు క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా సిబ్బంది స్పందనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా, సిబ్బందికి అవగాహన కల్పించేందుకు స్మోక్ గన్స్, ఫైర్ ఇంజన్ ద్వారా మాబ్ పై ఎలా ఫైర్ చేయాలి, ఎలాంటి పరిస్థితుల్లో ఏ విధమైన ఫైర్ వాడాలి అనే అంశాలను లైవ్ గా డెమో చేసి చూపించారు. దీనితో పోలీసు సిబ్బంది అనుభవం మరింత పెరిగిందని అధికారులు తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌లో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ రామ్ లాల్, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, రేవతి, ఆర్.ఎస్.ఐ లు శివశంకర్, మద్దయ్య, కానిస్టేబుళ్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా రిటర్నింగ్ అధికారులు చూడాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





సూర్యాపేట అక్షరకలం



గురువారం నూతనకల్ మండల కేంద్రంలోని ఎం ఆర్ సి భవనం, మిర్యాల , ఆత్మకూర్ ఎస్ మండలం ఏపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలలో మొదటి విడత గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక నిమిత్తం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎస్పి కే నరసింహ తో కలిసి ఆయన పరిశీలించారు.నూతనకల్ ఎం ఆర్ సి భవనంలో నూతనకల్, వెంకేపల్లి, యెడవల్లి, చిల్ప కుంట్ల గ్రామపంచాయతీ సర్పంచులకు, వార్డు సభ్యులకు నామినేషన్ సేకరించడం జరుగుతుందని అలాగే మిర్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో మిర్యాల, అల్లునూరు, లింగంపల్లి,మాచనపల్లి గ్రామపంచాయతీ సర్పంచులకు వార్డు మెంబర్లకు, ఏపూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏపూరు, ఏపూరు తండా, బొప్పారం,కాశిగూడెం, మక్త కొత్తగూడెం, రామన్నగూడెం, మిడ్తనపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.నామినేషన్ స్వీకరణ కేంద్రంలోకి అభ్యర్థి తో పాటు మరో ఇద్దరినీ మాత్రమే అనుమతించాలని అలాగే వాహనాలు 100 మీటర్ల దూరంలోనే ఆపేయాలని ఆదేశించారు.అభ్యర్థులకు నామినేషన్ ప్రక్రియ లో ఎలాంటి సందేహాలు ఉన్న హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవాలని, ఏలాంటి తప్పులకు ఆష్కారం లేకుండా జాగ్రత్తగా అధికారులు విధులు నిర్వహించాలని సూచించారు.గ్రామాల వారీగా స్వీకరించిన నామినేషన్ పత్రాలను వేరు వేరుగా భద్రపరచాలని సూచించారు. కలెక్టర్ వెంట డి ఎస్ పి ప్రసన్న కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ లు సునీత, మహ్మద్ హసీం, ఆర్ ఓ లు,అధికారులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి కి బీసీలు తగిన బుద్ది చెప్పాలి.



(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,27)

నారాయణపేట: అంబేద్కర్ భవన్ లో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ లు కల్పిస్తామని 17% కేటాయించి బీసీలను దగా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సర్పంచ్ ఎన్నికలలో బీసీలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ పేరుతో పోటీ చేసే అభ్యర్థులు బీసీలు అయినా సరే ఓడించాలని కోరారు, బీసీలను నమ్మించి మోసం చేస్తున్న పార్టీలను ప్రజా క్షేత్రం లో ఎండగట్టాలని అన్నారు.ఈ కార్యక్రమం లో లక్ష్మి కాంత్ రాజ్, ప్రవీణ్, కుమార్, నరేష్, కృష్ణహనుమంత్, అశోక్, సాయి తేజ, రామకృష్ణ, నవీన్, రామ్, బాలు, రాజేందర్, రాఘవేందర్,,పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## 4లేబర్ కోడ్లను రద్దు చేయాలి.– ఐ ఎఫ్ టు యు

అక్షర కలం / ఇల్లందు:

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు గురువారం ఇల్లెందు జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య కు గోదావరి లోయ బొగ్గగని కార్మిక సంఘం(ఐ ఎఫ్ టి యు)ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల శ్రీనివాస్,పోశం బాబు,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కుసారంగపాణి, ఏరియా కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు రావూరి ఉపేందర్ రావు,డి.మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల దృష్ట్యా పకడ్బందీ బందోబస్తు

– జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

–సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు

–నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

మద్యం పంపిణీ, అనైతిక ప్రలోభాలు ఉంటే

సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలలో నామినేషన్ కేంద్రాల అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరిగేలా అన్ని భద్రతాపరమైన ఏర్పాట్లు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలని పాటించాలని ఎన్నికల ప్రక్రియను భంగపరచాలని చూస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు. ఇప్పటికే జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే సోషల్ మీడియా పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం, ప్రత్యర్థులపై దుష్ప్రచారం, ఉద్రిక్తతకు దారితీసే పోస్టులు పెట్టడం, ఫార్వార్డ్ చేయడం లాంటి కార్యక్రమాలు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని విస్తృత తనిఖీలు : పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టామని పోలీస్ కమిషనర్ తెలిపారు. అర్ధరాత్రి సమయాల్లో తీరుగుతున్న అనుమానిత వ్యక్తుల వివరాలు, వేలిముద్రలను తనిఖీ చేస్తున్నారని అన్నారు. విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు నియంత్రణలో వుంటాయన్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. పోలీస్ గస్తీ పెంచి, పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. హెూటళ్ళు, లాడ్జీలపై పోలీసులు సోదాలు నిర్వహించి అనుమానిత వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు. అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా కట్టడి చేసేలా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని తెలిపారు.



## సర్వం సిద్ధం

–ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ త్రిపాఠి

–ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కొర్రా లక్ష్మికి వివరణ

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలుగా నియమితులైన ఐఏఎస్ అధికారి, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కొర్రా లక్ష్మికి వివరించారు. గురువారం గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి నల్గొండ కలెక్టరేట్ కు రాగా జిల్లా కలెక్టర్ పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలకురాలుకు వివరిస్తూ మొదటి విడత నామినేషన్ల స్వీకరణ మండలాలు, నామినేషన్ల ఏర్పాట్లు, ఆర్వో, ఏఆర్వోల నియామకం, సిబ్బంది, ర్యాండమైజేషన్, శిక్షణ, సూక్ష్మ పరిశీలకుల నియామకం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తదితర అన్ని వివరాలను



తెలియజేశారు. అంతేకాక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఎన్నికల కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఇతర నివేదికలను ఎప్పటికప్పుడు టి పోల్ ద్వారా పంపిస్తున్నామని తెలిపారు. అదే విధంగా సూక్ష్మ పరిశీలకుల నియామకానికి సంబంధించిన వివరాలను, పోలింగ్ కేంద్రాలు, సౌకర్యాలు తదితర వివరాలను అనంతరం ఎన్నికల పరిశీలకురాలు కొర్ర లక్ష్మి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ లతోకలిసి నార్కెట్ పల్లి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని, అనంతరం చిట్యాల మండలం, వెలిమినేడులో గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ వద్దకు వెళ్లి అక్కడ నామినేషన్ పత్రాలు, నామిషన్లు వేసే సందర్భముగా అభ్యర్థులు



పాటించవలసిన సూచనలు, ఇతర నియమ నిబంధనల కాఫీలు, నామినేషన్ పత్రంతోపాటు సమర్పించాల్సిన ధ్రువపత్రాల వివరాలు పరిశీలించడమే కాకుండా హెల్ప్ డెస్క్ లోని సిబ్బందితో మాట్లాడారు. అనంతరం నామినేషన్ల స్వీకరించే ఆర్ ఓ గదులను, మెటీరియల్ ను, ఇతర ఏర్పాట్లను పరిశీలించి నామినేషన్ల స్వీకరణ సందర్భంగా అనుసరిస్తున్న ప్రక్రియను అడిగి తెలుసుకుని ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లాకు గ్రామపంచాయతీ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమితులైన ఆదిత్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య , జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా అబ్జర్వర్ల నోడల్ అధికారి, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, పరిశీలకుల వెంట ఉన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955